# అవగాహన మాధ్యమం

## జాతీయ సంవాదపర ఆధారంగా (2008-2010)



# हम भी स्कूल में होते



अपनी ज़ुबान में सुनते
समझते
कह पाते
नई पौध उगाते

# అవగాహన మాధ్యమం

## జాతీయ విశేష సంవాదం (2008-2010) ఆధారంగా


विद्यया ऽ मृतमश्नुते

एन सी ई आर टी
NCERT

జాతీయ శైక్షణిక అనుసంధానము మరియు ప్రశిక్షణ పరిషత్
NATIONAL COUNCIL OF EDUCATIONAL RESEARCH AND TRAINING

**32146 — Samajh ka Madhyam**
**Rashytriya Parisamvad 2008–2010 per Aadharit (Telugu Language)**

**ISBN 978-93-5292-787-6**

**First Edition**

*August 2024 Shravana 1946*

**PD 1T BS**

***© National Council of Educational Research and Training, 2024***

**ALL RIGHTS RESERVED**

- No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted, in any form or by any means, electronic, mechanical, photocopying, recording or otherwise without the prior permission of the publisher.
- This book is sold subject to the condition that it shall not, by way of trade, be lent, re-sold, hired out or otherwise disposed of without the publisher's consent, in any form of binding or cover other than that in which it is published.
- The correct price of this publication is the price printed on this page, Any revised price indicated by a rubber stamp or by a sticker or by any other means is incorrect and should be unacceptable.

**₹ 65.00**

**OFFICES OF THE PUBLICATION DIVISION, NCERT**

NCERT Campus
Sri Aurobindo Marg
**New Delhi 110 016** **Phone : 011-26562708**

108, 100 Feet Road
Hosdakere Halli Extension
Banashankari III Stage
**Bengaluru 560 085** **Phone : 080-26725740**

Navjivan Trust Building
P.O.Navjivan
**Ahmedabad 380 014** **Phone : 079-27541446**

CWC Campus
Opp. Dhankal Bus Stop
Panihati
**Kolkata 700 114** **Phone : 033-25530454**

CWC Complex
Maligaon
**Guwahati 781 021** **Phone : 0361-2674869**

*Printed on 80 GSM paper with NCERT watermark*

Published at the Publication Division by the Secretary, National Council of Educational Research and Training, Sri Aurobindo Marg, New Delhi 110 016 and printed at Taj Printers, 69/6A, Najafgarh Road Industrial Area, Near Kirti Nagar Metro Station, New Delhi 110 015

**Publication Team**

| | |
|---|---|
| Head, Publication Division | : *Anup Kumar Rajput* |
| Chief Production Officer | : *Arun Chitkara* |
| Chief Editor | : *Bijnan Sutar* |
| Chief Business Manager | : *Amitabh Kumar* |
| Assistant Production Officer | : *Deepak Kumar* |

సవరించిన సంస్కరణ
2024

# ముందుమాట

పిల్లల ప్రాథమిక విద్య వారి మూల భాష విద్యావిధానమవుతుంది. అందువల్ల జాతీయ విద్యా విధానం 2020 మాతృభాషలో బోధనను మరోసారి గట్టిగా ప్రతిపాదించారు. గతంలోని అన్ని విద్యా సంబంధిత పత్రాలు కూడా మాతృభాష ద్వారానే బోధించాలని సూచిస్తున్నాయి. భారతదేశం బహుభాషావలంబీ దేశము. అందువల్ల పిల్లలందరికి విద్యను సులభంగా మరియు నిరంతరాయంగా ముందుకు తీసుకెళ్లడానికి భారతీయ భాషలను విద్యా బోధన మాధ్యమంగా మార్చాల్సిన అవసరం ఉంది. మాతృభాషలో బోధన అన్ని సబ్జెక్టులకు బలమైన పునాదిని అందించడంలో సహాయపడుతుంది. జాతీయ విద్యా విధానం 2020లో 5వ తరగతి వరకు మాతృభాష మాధ్యమంలో మాత్రమే విద్యాబోధన జరగాలని స్పష్టంగా పేర్కొనబడింది. 8వ తరగతి మరియు ఆ తరువాత కూడా దీనిని కొనసాగించడానికి ప్రయత్నాలు చేయాలి. బహుభాషావాదాన్ని ప్రోత్సహించడానికి, సైన్స్ మరియు ఇతర విషయాలలో (సబ్జెక్టులలో) మాతృభాషలో చక్కటి స్థాయి కలిగిన పాఠ్య సామగ్రిని అందుబాటులో ఉంచాలి. అందువలన పిల్లలు మాట్లాడే భాషకి మరియు పాఠశాలలో బోధించే భాషకి మధ్య అంతరాన్ని తగ్గించి మరియు భాషల మధ్య బలమైన వారధిని సృష్టిస్తుంది. దాని ఆధారంగా మాతృభాష అవుతుంది.

ఈ ముఖ్యమైన పథకంలో సహకరిస్తున్న దేశంలోని వివిధ భాషా నిపుణులు మరియు భాషా శిక్షా శాఖ పాత్ర ముఖ్యమైనది, ఇందువల్ల వారందరికీ ధన్యవాదాలు. ఈ బుక్‌లెట్ పిల్లల విద్యపై పనిచేస్తున్న వివిధ రాష్ట్రాల మార్గదర్శకులకు ఆధారంగా ఉపయోగపడుతుందని భావిస్తున్నాము.

దినేష్ ప్రసాద్ సకలాని
నిర్దేశకుడు
నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్

న్యూఢిల్లీ
మార్చ్ 2024

మొదటి సవరణ
2010

# ముందుమాట

పిల్లల జీవితం మరియు వారి శిక్షణలో భాష యొక్క పాత్రను గమనిస్తే, సమాజములో అనేక రకాల వైరుధ్యములు చుట్టూ ఉన్నాఈ. ఈ వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకునే ప్రయత్నాలు తరచుగా సామాజిక విశ్వాసాలు మరియు రాజకీయ వివాదాలతో చుట్టుముట్టుకోబడతాయి. విద్యారంగంలో భాషా విధానం చాలా కాలం పాటు చర్చ మరియు పరిశోధన పరిధికి వెలుపల ఉండటంలో ఆశ్చర్యం లేదు. ఈ పరిస్థితిని మార్చే లక్ష్యంతో జాతీయ పరిషత్తు 'అవగాహన మాధ్యమము' పేరుతో గోష్ఠులను (సెమినార్లను) నిర్వహించింది. ఉదయపూర్, పాట్నా, వారణాసి మరియు ఢిల్లీలో నిర్వహించిన ఈ సెమినార్‌లలో రోజువారీ పాఠశాల జీవితంలో పిల్లల భాషా అనుభవాల చర్చపై దృష్టి కేంద్రీకరించబడింది. భాషా వినియోగంలో విద్యా విధానంలోని దీర్ఘకాలంగా నిలిచిపోయిన చర్చలను మళ్లీ ప్రారంభించే ప్రయత్నం జరిగింది. ఈ ప్రయత్నాన్ని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో ఈ పుస్తకాన్ని పునఃముద్రిస్తున్నారు.

ఈ పుస్తకంలోని అంశాలు నాలుగు సెమినార్లలో లేవనెత్తిన ప్రశ్నలు మరియు వాటి సమాధానాలను కనుగొనడానికి జరిగిన వాద-సంవాదాల ఆధారంగా రూపొందించబడింది. ఈ పుస్తకం ద్వారా, ఉపాధ్యాయులు, వారి శిక్షకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంస్థల కార్యకర్తలు మరియు తల్లిదండ్రులతో సహా పిల్లల విద్యపై శ్రద్ధ వహించే పౌరులు విద్యలో భాష గురించి ఆలోచించడం మరియు సంభాషించేలా ప్రోత్సహించబడతారని ఆశిస్తున్నాము. అలాంటి విచారణ నేటి చారిత్రక అవసరము. విద్యాహక్కు చట్టం పిల్లల మాతృభాష యొక్క ప్రాముఖ్యతను పునరుద్ధరించడానికి ఇటీవలి ప్రయత్నాలు చేసింది. ఈ దశకు విద్య యొక్క వలసవాద చరిత్ర యొక్క వారసత్వం ద్వారా సృష్టించబడిన మానసిక మరియు సామాజిక సంకోచాన్ని తొలగించే శక్తి ఈ చర్యకు ఉంది. సహజంగానే ఏదైనా చట్టంలో ఉన్న అధికారాన్ని వ్యక్తీకరించడానికి సామాజిక మరియు సంస్థాగత సహకారం అవసరం. ఆంగ్ల మాధ్యమ పాఠశాలల ప్రాబల్యం కేవలం సమకాలీన వాస్తవికత మాత్రమే కాదు, సంక్లిష్టమైన సాంస్కృతిక నిర్మాణం కూడా. ఈ విషయాన్ని వాద-సంవాద పరిధిలోకి తీసుకురావడం ద్వారా మాత్రమే ఏదైనా మార్పును ఆశించవచ్చు.

జాతీయ పాఠ్యప్రణాళిక 2005 ఈ మార్పు యొక్క దిశని మరియు స్వభావాన్ని విశదంగా సూచిస్తుంది. ఈ సూచికలు భారతీయ భాషలు మరియు ఆంగ్ల బోధనకు సంబంధించిన జాతీయ దృష్టి సమూహాల

నివేదికలలో వివరించబడ్డాయి. ఈ రెండు పత్రాలు పిల్లల అవగాహన క్రమంలో సహజ అభివృద్ధి కలగడానికి తరగతి గదిలో బోధనా మాధ్యమంగా ఉపయోగ పడటమే కాకుండా మనోవైజ్ఞానిక పరంగా పెంపొందుతాయి.

భారతదేశంలోని బహుభాషా వాతావరణమే, ఈ సందర్భం యొక్క ముఖ్యమైన కోణము. మన దేశంలో పిల్లలు పుట్టినప్పటి నుండి బహుభాషా వాతావరణంలో నివసిస్తున్నారు మరియు వారి సహజ బుద్ధి వికాసంలో కూడా ఈ వాతావరణమునే అంతర్లీనంగా ఉన్న సృజనాత్మకతను స్వీకరించారు. ఈ విశాల భావాన్ని దృష్టిలో ఉంచుకోవల్సిన అవసరం ఉంది మరియు భాషా బోధన మరియు మాధ్యమం భాష ప్రశ్నకు సంబంధించి విద్యారంగం ఉన్న అవ్యవస్థని అర్థం చేసుకోవాలి.

భాష సంబంధిత విధానాలు మరియు కార్యక్రమాలను పునః పరిశీలించడానికి ఈ పుస్తకం ఒక ఆధారం అవుతుందని నేను విశ్వసిస్తున్నాను. 'అవగాహన మాధ్యమము' సెమినార్లలో పాల్గొన్న వారందరికీ పరిషత్తు తరపున నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సెమినార్లలోని చర్చలను పరంపరలను సంకలనం చేసి తమ అవిశ్రాంత కృషితో ఈ పుస్తక రూపాన్ని తెచ్చినందుకు భాషా విభాగానికి చెందిన డా. సంధ్యా సింగ్ మరియు డా. కీర్తి కపూర్‌లకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సెమినార్లను ఉత్సాహంగా నిర్వహించిన భాషా విభాగం అధిపతి ప్రొఫేసర్ రామజన్మ శర్మకు కృతజ్ఞతలు. ఈ పుస్తక ప్రచారం వల్ల భాషకు సంబంధించిన ప్రశ్నలపై లోతుగా ఆలోచించేలా రాష్ట్ర స్థాయి సంస్థలు ప్రేరణ పొందుతాయని ఆశిస్తున్నాను.

కృష్ణ కుమార్
న్యూఢిల్లీ నిదేశకుడు
4 మార్చ్ 2010 జాతీయ విద్యా పరిశోధన మరియు ప్రశిక్షణ పరిషత్

# ముందుమాట

మన జీవినంలో భాష ఒక అనివార్యమైన స్థానాన్ని కలిగి ఉంది మరియు భాష సంస్కృతిని-సంస్కారాన్ని రూపొందిస్తుంది. ఇది మన గుర్తింపు మరియు మాతృభాషలో బోధన పిల్లల సామాజిక మరియు సంజ్ఞానాత్మక నైపుణ్యాలకు మద్దతునిస్తుంది.

దేశవ్యాప్త చర్చల ఆధారంగా 2008-2010 మధ్య జరిగిన 'అవగాహన మాధ్యమము' అనే పుస్తకం మొదట హిందీలో తయారు చేయబడింది. ఇప్పుడు జాతీయ విద్యా ధృవీకరణ పత్రం 2020 యొక్క సంకలనం చేస్తూ, ప్రస్తుతం ఈ పుస్తకం దేశంలోని అన్ని విద్యా సంస్థలకు వారి స్వంత భాషలో అందుబాటులో ఉండటం అవసరము, అందుకే హిందీలో రూపొందించబడిన ఈ పుస్తకాన్ని 23 భాషలలోకి అనువదించబడింది. ఇంగ్లీషుతో సహా ఈ మాధ్యమం ద్వారా అందరికీ చేరుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ప్రయత్నాన్ని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో ఈ పుస్తకాన్ని వెలువరిస్తున్నారు. నాలుగు సెమినార్లలో లేవనెత్తిన ప్రశ్నలు మరియు వాటిపై లోతైన చర్చల సహాయంతో పుస్తకంలోని అంశాలు రూపొందించబడ్డాయి.

భాష సంబంధిత విధానాలు మరియు కార్యక్రమాలను అమలు చేయడంలో ఈ పుస్తకం కొత్త పాత్ర పోషిస్తుందని నాకు నమ్మకం ఉంది. 'అవగాహన మాధ్యమము' సెమినార్లల్లో పాల్గొన్న వారందరికీ పరిషత్తు తరపున నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ ముఖ్యమైన ప్రాజెక్టును ప్రేరేపించిన అప్పటి డైరెక్టర్, ప్రొఫేసర్ కృష్ణ కుమార్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు, వారి దర్శకత్వంలో ఈ పని సాధ్యమైంది. ఈ పుస్తక వ్యాప్తి వల్ల భాషకు సంబంధించిన ప్రశ్నలపై లోతుగా ఆలోచించేలా రాష్ట్ర స్థాయి సంస్థలు ప్రేరణ పొందుతాయని ఆశిస్తున్నాను.


సంధ్యా సింగ్<br>
ప్రొఫేసర్ మరియు అధ్యక్షులు<br>
భాషా శిక్షా విభాగం<br>
జాతీయ విద్యా పరిశోధన మరియు ప్రశిక్షణ పరిషత్

# పుస్తక నిర్మాణ సమితి

**రచన మరియు సమన్వయం**

ప్రో. సంధ్యా సింగ్
ప్రోఫేసర్ మరియు అధ్యక్షులు, భాషా శిక్షా విభాగం, ఎన్.సీ.ఈ.అర్.టీ

**సహాయకులు**

ప్రో. కీర్తి కపూర్
ప్రోఫేసర్, భాషా శిక్షా విభాగం, ఎన్.సీ.ఈ.అర్.టీ

**అనువాదకులు**

డా. ఎమ్. కిషన్
అసిస్టెంట్ ప్రోఫేసర్,
సంస్కృత విభాగం, ఢిల్లీ విశ్వవిద్యాలయము, కొత్త ఢిల్లీ.

**సహా అనువాదకులు**

చౌటి శివానంద్
రీసర్చ్ స్కాలర్, ఢిల్లీ విశ్వవిద్యాలయము, కొత్త ఢిల్లీ.

- విద్యాబోధన మాధ్యమం మాతృభాష అయితే అది భాషకి, సాంస్కృతికి మధ్య దూరాలను తగ్గించడంలో దోహదపడుతుంది. పిల్లలు ఇంటిలోని భాషను పాఠశాల భాషతో అనుసంధానించడం పాఠశాల యొక్క మొదటి కర్తవ్యం.
- ప్రాథమిక విద్య అంటే ఒక రకంగా భాషా బోధనే, గణితం, పర్యావరణం మరియు సమాజం ఇతర ప్రాథమిక విషయాలు కూడా మాతృభాషలోనే బాగా అర్థంచేసుకోవచ్చును.
- మాతృభాష/ప్రాంతీయ భాషలో విద్య అన్ని స్థాయిలలో కొనసాగాలి, ఎందుకంటే ఈ భాషలలో నైపుణ్యం అభివృద్ధి చెందడం వలన పిల్లల సంభాషణా నైపుణ్యానికి మానసిక వికాసానికి కావలసిన అన్ని మార్గాలను తెరుస్తుంది, ఇది ఆరోగ్యకరమైన పరస్పర చర్యలకు మరియు చక్కటి సంభావిత స్పష్టతకు దారితీస్తుంది.
- ప్రారంభ విద్యా మాధ్యమం పిల్లల మాతృభాషలో ఉంటే, పిల్లలలో సహజంగా ఇదివరకే ఉన్న జ్ఞానాన్ని, వారి భాష సామర్థ్యాన్ని మరియు మానసిక వికాసాన్ని సరిగ్గా ఉపయోగించుకోవచ్చు.
- పిల్లల ఇంటిభాష, వారుండే వాతావరణంలోని భాష మరియు పాఠశాలలోని బోధన భాషల మధ్య సమన్వయం లేక ఒక వారధిని సృష్టించడానికి ప్రతి ప్రయత్నాన్ని చేయాలి. ఆంగ్ల మాధ్యమం ఉన్న పాఠశాలలో కూడా పిల్లల మాతృభాషను మధ్యస్థ భాషగా ప్రోత్సహించాలి, తద్వారా పాఠశాలను మార్చకుండా ఒక మాధ్యమం నుండి మరొక మాధ్యమానికి మార్పు జరుగుతుంది.
- పాఠశాలలో విద్య అభ్యసించే సమయంలో ఇతర భాషలను కూడా నేర్చుకోడానికి ప్రోత్సహించే అన్ని ప్రయత్నములను చేయాలి.

*– భారతీయ భాషల బోధన (ఫౌండేషన్), ఎన్.సీ.ఈ.ఆర్.టీ.*

మొదటి ఎడిషన్

# కృతజ్ఞతలు

జాతీయ విద్యా పరిశోధన మరియు ప్రశిక్షణ పరిషత్, విద్యా విభాగం, ఎన్. సీ.ఈ.ఆర్.టీ. న్యూఢిల్లీ; యూ.ఎన్.ఐ.సీ,ఈ.ఎఫ్, పాట్నా; అర్.ఐ.ఈ., భువనేశ్వర్, అర్.ఐ.ఈ., మైసూర్, అర్.ఐ.ఈ., అజమేర్, ఇస్. సీ.ఈ.ఆర్.టీ, పాట్నా, విద్యా భవన్ సొసైటీ, ఉదయపూర్; కాశీ హిందూ విశ్వవిద్యాలయం, వారణాసికి చెందిన విషయ నిపుణులకు కృతజ్ఞతలు.

అనీతా రాంపాల్, ప్రొఫేసర్, విద్యా విభాగం (సీ.ఐ.ఈ), ఢిల్లీ విశ్వవిద్యాలయం, ఢిల్లీ; అరుణ్ కమల్, ప్రొఫేసర్, పాట్నా విశ్వవిద్యాలయం, పాట్నా, రమాకాంత్ అగ్నిహోత్రి ప్రొఫేసర్, భాషా విజ్ఞాన విభగం, ఢిల్లీ విశ్వవిద్యాలయం; రోహిత్ ధనకర్, నిదెశకులు, దిగంతర్, జైపూర్; హెచ్. కె. దీవాన్, ప్రోగ్రామ్ డైరెక్టర్, విద్యాభవన్ సొసైటీ, రాజస్థాన్; రాజేష్ సచ్‌దేవా, ప్రొఫేసర్, సీ.ఐ.ఐ.ఎల్, మైసూర్, హసన్ వారిస్, మాజీ డైరెక్టర్, యస్.సీ.ఈ.ఆర్.టీ., పాట్నా; ప్రియదర్శన్, సమాచార సంపాదకులు, ఎన్.డీ.టీ.వీ భారతదేశం, న్యూఢిల్లీ; అవధేష్ ప్రధాన్, ప్రొఫేసర్, హిందీ విభాగం, కాశీ హిందూ విశ్వవిద్యాలయం, వారణాసి; అహ్మద్ సజ్జాద్, మాజీ ప్రొఫేసర్, రాంచీ విశ్వవిద్యాలయం, రాంచీ; శుభ రావు, కన్వీనర్, సెంటర్ ఫర్ ఉమెన్ మరియు వికాస కెంద్రం, కాశీ హిందూ విశ్వవిద్యాలయం, వారణాసి; రియాజ్ అహ్మద్, కులపతి, విద్యా భవన్ సోసైటీ, రాజస్థాన్; ప్రేమ్‌పాల్ శర్మ, జాయింట్ సెక్రటరీ, రైల్ భవన్, రైల్వే మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ; సదానంద్ షాహి, ప్రొఫేసర్, హిందీ విభాగం, కాశీ హిందూ విశ్వవిద్యాలయం, వారణాసి; జ్ఞాన్‌దేవ్ మణి త్రిపాఠి, ప్రిన్సిపాల్, తపెందు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ స్టడీస్; ఎస్. రఘునాథన్, మాజీ విద్యా కార్యదర్శి, ఢిల్లీ ప్రభుత్వం; అపూర్వానంద్, ప్రొఫేసర్, హిందీ విభాగం, ఢిల్లీ విశ్వవిద్యాలయం; రాజేష్ భూషణ్, కార్యదర్శి, సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ, పాట్నా; శారదా కుమారి, సీనియర్ ప్రతినిధి, యస్. సీ.ఈ.ఆర్.టీ, న్యూఢిల్లీ; ఉషా శర్మ, రీడర్, ఆర్.ఐ.ఈ, అజ్మీర్, నూతన్ ఝా, ఉపాధ్యాయుడు, మిరాంబిక విద్యాలయ, న్యూఢిల్లీ, మణీంద్ర నాథ్ ఠాకూర్, అసోసియేట్ ప్రొఫేసర్, జె.ఎన్.యూ; కృష్ణ కుమార్, డైరెక్టర్, ఎన్.సీ.ఈ.ఆర్.టీ., న్యూఢిల్లీ; రామజన్మ శర్మ, ప్రొఫేసర్ మరియు అధ్యక్షులు, భాషల విభాగం, ఎన్.సీ.ఈ.ఆర్.టీ., న్యూఢిల్లీ; ఎ.కె. మిశ్రా, ప్రొఫేసర్, ఎన్.ఈ.అర్.ఐ.ఈ., శిలాంగ్; సంధ్యా సింగ్, రీడర్, భాషా విభాగం, ఎన్.సీ.ఈ.ఆర్.టీ., న్యూఢిల్లీ; కీర్తి కపూర్, వరిష్ఠ ప్రతినిధులు, భాషా విభాగం, ఎన్.సీ.ఈ.ఆర్.టీ. న్యూఢిల్లీ వారికి పరిషత్ కృతజ్ఞతలు తెలుపుతోంది.

ఉత్తరప్రదేశ్ పరిషత్, బీహార్, జార్ఖండ్, ఉత్తరాఖండ్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్ మరియు ఢిల్లీ నుండి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ-శిక్షకులకు ధన్యవాదాలు తెలియజేస్తుంది. పుస్తకం అభివృద్ధి రుచి సైనీ మరియు నరేంద్ర వర్మ, డీ.టీ.పీ ఆపరేటర్ రాధా, రివ్యూవర్ శాంతాదేవీ, కాపీ ఎడిటర్ మరియు ప్రాజెక్ట్ ఫెలోస్ అయిన ధనంజయ్ సింగ్ మరియు ఉపేంద్ర సింగ్ సత్యార్థికి కూడా కృతజ్ఞతలు తెలిపారు.

## మెరుగుపరచబడిన సంస్కరణ

సమన్వయం కోసం, డా. సంధ్యా సింగ్, ప్రొఫేసర్ మరియు అధ్యక్షులు, భాషా విభాగం అధ్యక్షులు, ఎన్.సీ.ఈ.ఆర్.టీ.; అనువాదకులు, డా. ఎమ్. కిషన్, అసిస్టెంట్ ప్రొఫేసర్, సంస్కృత విభాగం, ఢిల్లీ విశ్వవిద్యాలయము, కొత్త ఢిల్లీ; సహా అనువాదకులు, చౌటి శివానంద్, రీసర్చ్ స్కాలర్, ఢిల్లీ విశ్వవిద్యాలయము, కొత్త ఢిల్లీ. సమీక్షించినవారు, జితిన్ కుమార్ (జూనియర్ ప్రాజెక్ట్ అసిస్టెంట్); నీలం కుమారి (జూనియర్ ప్రాజెక్ట్ అసిస్టెంట్) మరియు అమజద్ హుసైన్ (గ్రాఫిక్ డిజైనర్) కూడా సహకరించారు.

# విషయసూచిక


**ముందుమాట** (పరివర్ధిత సవరణ) **iii**

(మొదటి సవరణ) **v**

**భూమిక** **vii**

**1. విద్యా విషయమైన పత్రాల భాష** **1-11**

- ఎడ్యుకేషన్ కమిషన్ రిపోర్ట్ : స్కూల్ కరికులమ్ 1964-66
- జాతీయ విద్యా విధానం, 1968
- జాతీయ విద్యా విధానం- 1986
- ప్రోగ్రామ్ ఆఫ్ ఇంప్లిమెంటేషన్ 1992
- నేషనల్ కరికులం ఫ్రేమ్‌వర్క్ 1988, 2000
- నేషనల్ కరికులం ఫ్రేమ్‌వర్క్ 2005
- రాష్ట్రీయ శిక్షా నీతి (NEP) - 2020

**2. భాష - అవగాహన** **12-19**

- పిల్లల అవగాహన మరియు భాష
- అర్థం చేసుకోవడానికి భాష ఆధారం
- భాష మరియు సామాజిక సమానత్వం
- పిల్లల గుర్తింపు ప్రశ్న
- అర్థవంతమైన విద్యా ప్రయత్నాలు

**3. బహుభాషత్వం** **20-30**

- బహుభాషా ప్రయోజనం
- పిల్లల భాషా సామర్థ్యం
- సార్వత్రిక వ్యాకరణం
- బహుభాషావాదం మరియు మైనారిటీ మరియు గిరిజన భాషల భావన
- బహుభాషావాదం మరియు దక్షిణ భారత భాషలు
- బహుభాషా మరియు ఆంగ్ల తరగతులు
- బహుభాషా తరగతులు
- బహుభాషావాదం యొక్క సవాళ్లు

**4. పాఠ్యవిషయాల కేంద్రం గా భాష** **31-45**

- చరిత్ర విండో ద్వారా

- అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయుడు భాషా గురువు
- ఆలోచన స్వేచ్ఛ మరియు వాస్తవికత యొక్క ప్రశ్న
- భాష మరియు ఇతర విషయాలు
- సాంకేతిక పరిభాష మరియు పిల్లల అవగాహన
- ఉన్నత విద్య మరియు ఇతర సబ్జెక్టులు

**5. భాషలలో సంభాషణ (సందర్భం: ఇంగ్లీష్ మరియు హిందీ)** **46-52**

- ఇంగ్లీష్ మరియు హిందీకి సంబంధం
- 1967 తర్వాత
- 1987 యుగం
- మార్పు యొక్క కొత్త యుగం
- ఇంగ్లీష్ అభివృద్ధి చరిత్ర
- కొత్త పదాలను రూపొందించాలి

**6. సమస్యలు- సవాళ్లు** **53-60**

- ఉపాధ్యాయుల తయారీ
- సామాజిక తయారీ
- అడ్మినిస్ట్రేటివ్ ప్రిపరేషన్

**అనుబంధం** **61-63**

**సందర్భము** **64-65**

1

# విద్యా విషయమైన పత్రాల భాష



- **విద్యా కమిషన్ నివేదిక: పాఠశాల పాఠ్యాంశాలు – 1964-66**
- **జాతీయ విద్యా విధానం – 1968**
- **జాతీయ విద్యా విధానం – 1986**
- **అమలు కార్యక్రమం– 1992**
- **జాతీయ పాఠ్యప్రణాళిక కార్యాచరణ/(ఫ్రేమ్‌వర్క్) – 1988, 2000**
- **జాతీయ పాఠ్యప్రణాళిక కార్యాచరణ /(ఫ్రేమ్‌వర్క్)– 2005**

మనకి రెండు పెదవులు ఉన్నాయి. ఆ రెండు పెదవులూ నాలుకతో కలిసి ఒక పద్ధతి లో సంచ్లించప్పుడు ఒక లయబద్ధమైన భాష ఏర్పడుతుంది. ఒక పెదవి కదిలి, రెండవది కదలక పోతే, సంభాషన అసంభవం అవితుంది. (భాష పైన ఒక కవి యొక్క ద్రుష్టి) 1971 లెక్కల ప్రకారం మన దేశంలో 1652 భాషలు ఉండేవి. వీటిలో 47 భాషలు మాత్రమే పాఠశాలలో పిల్లలకు అర్ధమయ్యే మాధ్యమంగా మారాయి. (మూలం: భారతీయ భాషల బోధన – 2005). మితా భాషలు ఇప్పటికి మరుగున ఉన్నాయి. ఇంకొన్ని భాషలు త్వరలోనే తమ ఉనికిని కోల్పోతాయి. ఎందుకు ఇలా?---- కొన్ని భాషలు మౌనంగా ఉండడమే కారణమా? లేక ఈ నిశ్శబ్దం అనేక సంస్కృతులు, అనేక సమాజాలు, అనేక భాషలు, కోట్ల కొలది పిల్లలు శాశ్వతంగా మౌనంగా, నిశ్శబ్దం గా ఉండి పోతారనడానికి ఒక సంకేతమా? ఇది ఒక అలోచించవలసిన విషయం.

ఏ భాష అయినా దాని అనుబంధ భాషలతో కలిసినప్పుడే అభివృద్ధి చెందుతుందని మనం ఒప్పుకోవాలి. ఇప్పుడు మనం హిందీ గురించి మాత్రమే మాట్లాడితే, హిందీ అనేక ప్రాంతీయ భాషలతో కలిసి తయారయ్యింది అని గమనించాలి.తన పకానున్న భాషలను కలుపుకుంటూ, కిలకిల లాడుతూ ముందుకు పోతే పిల్లలు కూడ వారి వారి భాషల్లోనే వినడం, మాట్లాడటం జరుగుతుంది. ఇప్పుడు నిస్సబ్దం గా ఉండి పోయిన భాషలు ఇలాంటి కదలిక కొసమే ఎదురు చూస్తున్నాయి. రెండు పెదవులు కలవడం కోసం, అంటే,

పిల్లల అర్ధం చేసుకోవడం, అలా భాష వికసించడం అనే రెండు పెదవులు కలిసి, ఆ భాషలకు జన సామాన్యము లో స్థానం కలగడం కొసం ఎదురు చూస్తున్నాయి.

స్వాతంత్ర్యానంతర విద్యా పత్రాలన్నింటిలో, మాతృభాషను అవగాహన మాధ్యమంగా (ముఖ్యంగా ప్రాథమిక విద్యలో) ఉపయోగించాలనే మాట వచ్చింది. అంతే కాక, పిల్లల అవగాహన కి సహాయం చేసేది,, వారి భావ వ్యక్తీకరణ కి ఉపకరించేది అయిన సాధనం గా మాత్రు భాషకి ముఖ్య స్థానం దొరికింది. అనెక పత్రాలలోని భాషా సంబంధిత సూచనలు ఈ క్రింద పొందుపరబడినాయి:

**విద్యా కమిషన్ నివేదిక: పాఠశాల పాఠ్యప్రణాళిక– 1964-66**
ఈనాడు, ప్రాథమిక విద్యలో మనం పరిష్కరించుకోవాల్సిన ప్రశ్నకి సమాధానం ఏమిటంటే, ప్రాథమిక విద్యకి ఆధార భూతమైన మాతృభాషలో బాగా బోధించడం, నిరక్షరాస్యతను తొలగించడం (రూపుమాపడం). పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా, ముందుగా, ప్రాథమిక విద్య లో పాఠ్యాంశాలు మొత్తం ఒకే భాషలో నెర్చుకొడం పైన ఆధారపడి ఉంటాయి. విద్యాభివృద్ధి అయినాక, ఆర్థిక పరిస్థితి లొ అభివ్రుద్ధి వచ్చిన తర్వాతనే వారు ప్రాథమిక దశలో మరొక భాషను ప్రవేశపెట్టారు.

* * *

ఆంగ్లము వంటి విదేశీ భాషను నేర్చుకునే ముందు మాతృభాషపై తగినంత పట్టు సాధించాలని మేము భావిస్తున్నాము. అదనంగా, లక్షలాది మంది విద్యార్థులను చేర్చుకునే దిగువ ప్రాథమిక తరగతుల్లో ఆంగ్లాన్ని సమర్థవంతంగా బోధించడానికి, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో అవసరం, కానీ అంత మంది అందుబాటులో లేరు. ఒక వేళ ఉన్నా, ఈ కర్యక్రమానికి కేటాయించిన నిధులపై అధిక భారం పడతుంది. మా అభిప్రాయం ప్రకారం, ఇది చాలా పెద్ద పని, అంతే కాక వ్యయ ప్రయసలతో కూడుకున్నది కనుక ఫలించదు. దీని వలన పాఠశాల దశలో ఆంగ్ల మాధ్యమిక ప్రమాణం పెరగడానికి బదులుగా పడిపోతుంది. అందువల్ల ప్రయోగాత్మక ప్రాతిపదికన కొన్ని పాఠశాలల్లో తప్ప, ఆంగ్లము ను విదేశీ భాషగా అధ్యయనం చేయడం ఐదవ తరగతి కంటే ముందుగానే ప్రారంభించాల్సిన అవసరం లేదని మేము సిఫార్సు చేస్తున్నాము.

*— విద్యా కమిషన్ నివేదిక, 1964-66, పేజీలు 218-219*

**జాతీయ విద్యా విధానం – 1968**

భారతీయ భాషలు, సాహిత్యం యొక్క సరైన అభివృద్ధి, శిక్షణ, సాంస్కృతిక అభివృద్ధి ఇవన్నీ ఒక దానిపైన ఒకటి ఆధారపడి ఉంటాయి. లేని పక్షంలో ప్రజలలో సృజనాత్మక శక్తి అభివృద్ధి చెందదు, విద్యా స్థాయి పెరగదు, ప్రజలకు విజ్ఞానం అందుబాటులో ఉండదు, విద్యావంతులు మరియు సామాన్యుల మధ్య అంతరం అలాగే ఉంటుంది; పెరగకపోయినా తగ్గదు. ప్రాథమిక మరియు మాధ్యమిక స్థాయిలో ఇప్పటికే అనేక భాషలను బోధనా మాధ్యమంగా ఉపయోగిస్తున్నారు. ఉన్నత విద్యలోనూ దీన్ని అమలు చేయాలి.

**హిందీ:**హిందీ అభివృద్ధికి వీలైనంత కృషి చేయాలి. ఆర్టికల్ 351 దృష్టిలో ఉంచుకుని, హిందీని అనుసంధాన భాషగా మరియు భారతదేశ మిశ్రమ సంస్కృతిని వ్యక్తీకరించే మాధ్యమంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. హిందీయేతర రాష్ట్రాల్లో ఎక్కడైనా హిందీని ఉన్నత విద్యకు బోధనా మాధ్యమంగా చేస్తున్నారంటే, దానిని ప్రోత్సహించాలి. (గమనిక: ఇది అన్ని భారతీయ భాషలకు వర్తించవచ్చు.)

**అంతర్జాతీయ భాషలు:** ఆంగ్లము మరియు ఇతర అంతర్జాతీయ భాషల అధ్యయనం పైన ప్రత్యేక శ్రద్ధ అవసరం. ముఖ్యంగా శాస్త్రీయ మరియు సాంకేతిక విజ్ఞాన రంగంలో ప్రపంచ పరిజ్ఞానం నిరంతరం పెరుగుతోంది. ఈ అభివృద్ధితో భారతదేశం కలిసి నడవడమే కాకుండా ఆ అభివృద్ధికి గణనీయమైన సహకారం అందించాలి. ఇందుకోసం ప్రత్యేకంగా ఆంగ్ల పరిజ్ఞానాన్ని బలోపేతం చేసుకోవాలి.

*— జాతీయ విద్యా విధానం- 1968, పేజీనం-3,4*

1968 విధానంలో కూడా త్రి భాషా సూత్ర చర్చకు ప్రాధాన్యత ఇవ్వబడింది. ఇది జాతీయ పాఠ్య ప్రణాళిక ఫ్రేమ్‌వర్క్ (రూ పురేఖ) లో(2005)లో ఉంచబడింది—

## త్రి భాషా సూత్రం

- **ప్రథమ భాష**
  - పాఠశాలలో బోధించే మొదటి భాష మాతృభాష లేదా ప్రాంతీయ భాష అయి ఉండాలి.
- **ద్వితీయ భాష**
  - హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో, రెండవ భాష ఏదైనా ఇతర ఆధునిక భారతీయ భాష లేదా ఆంగ్లం, మరియు
  - హిందీ మాట్లాడని రాష్ట్రాల్లో, రెండవ భాష హిందీ లేదా ఆంగ్లం.

- **తృతీయ భాష**
  - హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో మూడవ భాషగా ఆంగ్లము ఉంటుంది. లేకపోతే ద్వితీయ భాషగా బోధించబడని ఏ ఆధునిక భారతీయ భాష అయిన ఉండ వచ్చును .
  - హిందీ మాట్లాడని రాష్ట్రాలలో మూడవ భాషగా ఆంగ్లము ఉంటుంది , లేకపోతే , ద్వితీయ భాషగా బోధించబడని ఏ ఆధునిక భారతీయ భాష అయిన ఉండ వచ్చును.

*— భారతీయ భాష శిక్షణ- ఆధార పత్రం - పేజీ 13*

## జాతీయ విద్యా విధానం- 1986

1986 విద్యా విధానం, 1968 విద్యా విధానం ఆధారంగా భాషా విద్యకు సంబంధించిన అంశాలను చర్చించింది. ఈ విధానం ఉన్నత విద్య స్థాయిలో కూడా ప్రాంతీయ భాషను భాషమాధ్యమంగా ఉపయోగించడాన్ని నొక్కి చెబుతుంది; మూడు భాషల సూత్రాన్ని ఖచ్చితం గా అమలు చేయాలి; విద్య యొక్క ప్రతి దశలో, పిల్లల భాషాభివృద్ధిపై శ్రద్ధ వహించాలి. ఇంగ్లీష్ మరియు ఇతర విదేశీ భాషల అధ్యయనం కోసం సౌకర్యాలను అందించాలి; రాజ్యాంగంలోని ఆర్టికల్ 351లో పొందుపరిచిన విధంగా హిందీని అనుసంధాన భాషగా అభివృద్ధి చేయాలి. పుస్తకాలను ఒక భాష నుండి మరొక భాషలోకి అనువదించడం మరియు ద్విభాషా మరియు బహుభాషా నిఘంటువులపై తీవ్రమైన కృషి చేయవలసిన అవసరం ఉంది.

*— అమలు కార్యక్రమం – 1992, పేజీ 94*

1986 యొక్క విధాన అమలులో కొన్ని భారతీయ భాషల అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన సూచనలను కలిగి ఉన్నాయి.

- ఆధునిక భారతీయ భాషలలో పాఠ్యపుస్తకాలు/సూచన పుస్తకాలను సిద్ధం చేసి ప్రచురించాలి.
- విశ్వ విద్యాలయ అధ్యాపకులకు సూచనా కార్యక్రమాలను(orientation) నిర్వహించాలి.
- పాఠ్య పుస్తకాలు మరియు సందర్భ పుస్తకాలను ఆంగ్లం నుండి భారతీయ భాషలోకి అనువదించాలి. ఈ పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి.

ఈ సూచనలు కూడా అవగాహన సాధనాల కోణం నుండి గమనించదగినవి.

## పట్నాయక్-1986 (ఎ)

- పాఠశాల విద్య యొక్క మాధ్యమిక లేదా ఉన్నత స్థాయిలో బోధనా

మాధ్యమం, క్రమంగా ప్రాంతీయ భాష లేదా రాష్ట్ర స్థాయి భాష లేదా హిందీ లేదా ఆంగ్ల భాష కావచ్చు.

- మా దృష్టిలో (ప్రకారం) ప్రాథమిక విద్య ప్రధానంగా భాషా బోధన, కాబట్టి మాతృభాష లేదా ప్రాంతీయ భాష కూడా తప్పనిసరి గా (సబ్జెక్టులు)గా బోధించాలి.
- మానవులకు భాషలను నేర్చుకునే అపారమైన సామర్థ్యం ఉంది, ముఖ్యంగా వారు చిన్న వయస్సులో ఉన్నప్పుడు. తగిన సౌకర్యాలు అందుబాటులో ఉంటే ప్రాథమిక స్థాయిలో ఆంగ్లాన్ని కూడా బోధించవచ్చు. అయితే దానికి అనుగుణమైన సాధనాలు ఉందాలి. ఆంగ్ల భాషా బోధన పెంచినప్పటికీ,కొన్ని సంవత్సరాల వరకూ కోరుకున్న ఫలితాలు లభించవు. కాని జన సామన్య అభిప్రాయానికి విరుద్ధం అయిన విషయమెమిటంటే, భాషలు ఒకదానితో ఒకతి కలిసి వృద్ధి చెందుతాయి.
- త్రిభాషా సూత్రం లో మూడు భాషలు కనీసం గా ఉన్నాయని స్పష్టమైంది. కానీ ఈ మూడు భాషల విషయం ఈ సూత్రానికి గరిసష్త పరిమితి కాదు, అంటె మూడు కంతె ఎక్కువ భాషలు ఉందవచ్చును. ఉదాహరణకు, సాంప్రదాయ సంస్కృత భాషకి భిన్నంగా ఉండే సంస్కృత భాషని ఆధునిక భారతీయ భాషగా చదవచ్చును.
- శాస్త్రీయ భాషలను, విదేశీ భాషలను, వాటి సహజ పద్ధతి లో చదవాలి, బోధించాలి. ఇవి వ్యాకరణ సంక్లిష్టతను అర్దం చెసుకొడానికి, ఆయా సంప్రదాయాలు, సంస్కృతులు అర్దం చెసుకొదానికి, మంకి ఇంతవరకు అందుకొవదానికి వీలు కలగని వ్యక్తులను చేరుకోవడానికి సహాయపడతాయి.

*— భారతీయ భాషల బోధన మూల పత్రం , పేజీ 16*

## అమలు కార్యక్రమం – 1992

### వ్యావహారిక త్రిభాషా సూత్ర ఆధారాలు

వ్యావహారిక త్రిభాష సూత్రాలను రూపొందించడంలో ఈ క్రింది మార్గదర్శక సూత్రాలు సహకరిస్తాయి-

- ఎప్పటి వరకు ఐతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలొ అధికారిక భాషగాను, విస్వవిద్యాలయ స్థాయి లొ ముఖ్య బొధనా భాష గాను, ఉంతుందొ ఆంగ్లము ఉంటుందో , అప్పటిదాక ఆ భాషకు ఉన్నత స్థానము ఉంతుంది. విశ్వవిద్యాలయాలలో ప్రాంతీయ భాషలే ఉన్నత బోధనా మాధ్యమంగా మారిన తర్వాత కూడా, ఆంగ్ల భాష యొక్క వ్యావహారిక పరిజ్ఞానం విద్యార్థులందరికీ చాలా ఉపయోగకరంగా

ఉంటుంది. అంతె కాక, విశ్వవిద్యాలయాలలొ ప్రవేశం కోరుకునే వారికి ఆంగ్ల భాషా పరిజ్ఞానం చాలా అవసరం.

- పాఠశాలలో భాష నేర్చుకొవడం లొని యోగ్యత స్థాయి అనేది ఒక భాష ఎన్ని సంవత్సరాలు చదివారు అనే విషయం పైన మాత్రమే అధారపదదు. విద్యార్థులకు ఎదురుగా ఉండే ప్రేరణలు, భాష నేర్చుకునే దశ, వారికి భాష నెర్పుతున్న ఉపాధ్యాయులు, బొధనా విధానాలు , పద్ధతులు – వీటన్నిటి పైన ఆధారపడి ఉంటుంది. సరైన సౌకర్యాలు లేనప్పుడు, ఒక భాషను ఎక్కువ కాలం బోధించడం కూడా మంచి ఫలితాలను ఇవ్వదు, అయితే అనుకూలమైన పరిస్థితులు ఉన్నప్పుడు తక్కువ సమయంలో కూడా మంచి ఫలితాలు వస్తాయి. చాలా చిన్న వయస్సులో పిల్లలకు రెండవ భాష నేర్పడానికి అనుకూలంగా వాదనలు చేయవచ్చు, కానీ మా దృష్టిలో ప్రాథమిక పాఠశాలల్లో లక్షలాది మంది విద్యార్థులకు భాష నేర్పడానికి అర్హత కలిగిన ఉపాధ్యాయులను ఏర్పాటు చేయడం చాలా కష్టమైన పని.
- ఏ దశలో హిందీ లేదా ఆంగ్లము ను ద్వితీయ భాషగా తప్పనిసరిగా ప్రవేశపెట్టాలి? ఎంతకాలం బోధించాలి? ఈ ప్రశ్నాలు స్థానిక స్పందన మీదా, అవసరాల మీద ఆధారపడి ఉంటుంది. అంతె కాక ఈ విషయాన్ని ప్రతి రాష్ట్రం యొక్క విచక్షణకు వదిలివేయాలి.
- నాలుగు భాషల అధ్యయనం ఏ దశలోనూ తప్పనిసరి కాకూడదు, అయితే స్వేచ్ఛగా చదవాలని అనుకుంటే నాలుగు లేదా అంతకంటే ఎక్కువ భాషల అధ్యయనం కోసం సౌకర్యాలు అందుబాటులో ఉండాలి.

*— జాతీయ పాఠ్యప్రణాళిక రూపురేఖలు – 1988, 2000 1988 మరియు 2000*

## జాతీయ పాఠ్యప్రణాళిక రూపురేఖలు – 1988, 2000

1088, 2000 లలొ ఏర్పడిన జాతీయ పాఠ్యప్రణాళికలలొ అన్ని స్థాయిలలో పాఠశాలలో, లేక, కనీసం ప్రాథమిక స్థాయి వరకు బోధనా మాధ్యమం మాతృభాష లేదా ప్రాంతీయ భాషగా ఉండాలి. (ఎన్.సీ.ఎఫ్.ఎస్.ఈ-2000). అయితె ఇక్కడ మాతృభాషకి, ప్రాంతీయ భాషకి మధ్య ఉండె వ్యత్యాసం అనే ఒక తీవ్రమైన సమస్యని విస్మరించారు. ఎద్రైనా ప్రాంతం లొ విద్యార్థి మాతృభాష ,ప్రాంతీయ భాష కాకపోతే మొదటి రెండేళ్లు మాతృభాష ద్వారానే విద్యాభ్యాసం చేయవచ్చని ఈ ప్రణాలిక లో చెప్పబడింది. మూడవ తరగతి నుండి, ఆ పైన 'ప్రాంతీయ భాషను బొధనా భాషగా స్వీకరించవచ్చు' (NCFSE 2000)

*— భారతీయ భాషల బోధన ఆధారపత్రాలు, పేజీలు 15-16*

## అంతర్జాతీయ పాఠ్యప్రణాళిక రూపురేఖలు-2005

రెండు భాషలు, లేక అనేక భాషలు తెలిసి ఉండడం వలన అనేక ప్రయోజనాలు ఉంటా యని ఈ రోజు మనకు ఖచ్చితంగా తెలుసు. భారతదేశ భాషా స్థితి బవలన్ ఉత్పన్నమయ్యే సమస్యలను ఎదుర్కునడానుకి, అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఈ త్రి భాషా సూత్రం ఒక ప్రయత్నం. అనేక భాషలు నేర్చుకోవడానికి మార్గం సుగమం చేయడానికి ఇది ఒక వ్యూహం. దీన్ని, భావములోనూ, కార్యాచరణ లోనూ, రెండు రూపాల్లోనూ, అనుసరించ్చలిసిన ఆవస్యకత ఉంది. భారతదేశంలో బహుభాషావాదాన్ని, జాతీయ సామరస్యాన్ని వ్యాప్తి చేయడం దీని ప్రాథమిక లక్ష్యం.

ఈ లక్ష్యాలను సాధించడంలో క్రింది మార్గదర్శకాలు సహాయపడతాయి.

- భాషా బోధన అన్ని భాషల లోనూ ఉండాలి. ఇది కెవలం అనేక భాషలు నెర్పడం కొసం మాత్రమే కాదు; బహుభాషా తరగతిని అభివృద్ధి కి దోహహదం చేసే వ్యూహ రచన లో ఒక వనరుగా తయారు చెయ్యాలి.
- పిల్లలు తమ ఇళ్ళల్లో మాట్లాడుకునే భాష (ఏ) 3.1 లో నిర్వచించినట్లుగా, పాఠశాలలో బోధనా మాధ్యమం గా ఉండాలి.
- పాఠశాలలో ఉన్నత స్థాయిలో విద్య పిల్లలు ఇళ్ళలో మాట్లడుకునే భాష(ల) ద్వారా అందించ బడక పోతే, ప్రాథమిక స్థాయి లో పిల్లలు ఇళ్ళలో మాట్లడుకునే భాష(లు) ద్వారా మాత్రమే విద్యా బోధన జరగాలి. పిల్లలు ఇళ్ళలో మాట్లడుకునే భాష(ల) కు ప్రాధాన్యత, గౌరవం ఇవ్వడం చాలా అవసరం. మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 350 ప్రకారం –" ప్రతీ రాష్ట్రం లోనూ, ఆయా రాష్ట్రాలలోని ప్రతీ ప్రాంతీయ భాష మాట్లాడే అల్ప సంఖ్యాక వర్గములకి చెందిన బాలకులకి, ప్రాథమికా దశ లో మాతృభాషలో విద్యని అందించ గలిగిన అవకాశాలను కల్పించే ప్రయత్నం చేస్తాము."

*— జాతీయ పాఠ్య ప్రణాళిక ఫ్రేమ్‌వర్క్ 2005, పేజి 42*

అందువల్ల, జాతీయ పాఠ్య ప్రణాళిక ఫ్రేమ్‌వర్క్ (2005) కోసం ఫోకస్ గ్రూప్ 'భారతీయ భాషల బోధన' లో, పాఠశాల స్థాయిలో, ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలో బోధనా మాధ్యమం మాతృభాషగా ఉండాలని సూచించింది. ప్రాథమిక విద్యలో మాతృభాషను మాత్రమే మాధ్యమంగా ఉపయోగించాలని ఎన్.సి.ఈ.ఆర్.టి. ద్వారా భాష అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమితి 1986 లో సూచించింది. భారత దేశపు పరిస్థితులలో ఇది చాలా అవసరం ఎందుకంటే-

- ఇది జాతీయ పునర్నిర్మాణంలో ప్రజలను భాగస్వామ్యులను

చేస్తుంది.

- ఇది కొంతమంది ఉన్నత వర్గాలకే పరిమితమైన జ్ఞానాన్ని విముక్తి చేస్తుంది.
- ఇది పరస్పర సహకార మరియు పరస్పర ఆధారిత సమాజాన్ని నిర్మించడంలో సహాయపడుతుంది.
- ఇది ఎక్కువ మంది వ్యక్తులకు తమ అభిప్రాయాన్ని తెలియజేయడానికి అవకాశం కల్పిస్తుంది. అందువల్ల ప్రజాస్వామ్యానికి మెరుగైన భద్రతా కల్పించడానికి అవకాశం కలుగుతుంది .
- సమాచార వికేంద్రీకరణకు మార్గాన్ని తెరుస్తుంది. అంతే కాక, నియంత్రిత మీడియాకు బదులుగా స్వతంత్ర మీడియా అభివృద్ధిలో సహాయక పాత్రను పోషిస్తఉంది. దీనితో పాటు ఎక్కువ మందికి విద్య అందించడం తో పాటు వ్యక్తిత్వ వికాసానికి అవకాశాలను కూడా అందిస్తుంది.

*— భారతీయ భాషల బోధన- మూల పత్రం, పేజీలు 14-15*

## జాతీయ బోధానా విధానం -2020

- పిల్లలు తమ ఇళ్ళలో మాట్లాడుకునె భాష, లేక మాతృభాషలో చెప్పబడిన విషయాలను, చాలా త్వరగా గ్రహించగలుగుతారన్న విషయం అందరికీ తెసిందే. సాధారణం గా పిల్లలు నివసించే ప్ర్రంతం లో ఉన్న ప్రాంతీయ భాష కానీ, వారీ మాత్రు భాష కానీ వాళ్ళ ఇళ్ళలో మాట్లాడుకునే భాష అవుతుంది. అయితె ఒక్కొక్కసారి, కుటుంబం లో అనేక భాషలు మాట్లాడె వారు ఉంటే, ఆ ఇంట్లో మాట్లాడుకునే భాష, ప్రాంతీయ భాష కంటె, వారి మాత్రు భాష కంటె భిన్నంగా ఉండవచ్చును. అందువలన, 8వ తరగతి వరకు, లేక కనీసం 5 వ తరగతి వరకు ఈళ్ళలో మాట్లాడుకునె భాష, లేక మాత్రుభాష, లెక, ప్రాంతీయ భాష, లెక స్థానీయ భాష, బోధనా భాషగా ఉండాలి. ఆ తరువాత, ప్రాంతీయ భాష, లెక స్థానీయ భాష ఎక్కడ కావాలంటే అక్కడ బోధించవచ్చును. పాఠశాలలు నిజంగానూ, సార్వ జనికం గానూ కూదా ఈ విధానాన్ని అవలంబించ వచ్చును.

*— జాతీయ విద్యా విధానం 2020, అధ్యాయం 4.11*

- రెండు నుంచి ఎనిమిది సంవత్సరాల మధ్య వయసు లో ఉన్న పిల్లలు, భాషలను చాలా త్వరగా నేర్చుకుంటారనీ బహుభాషలు నేర్చుకోఅడం వలన వీరి భాష పరిగ్నానం బాగా పెరుగుతుందనీ, మాత్రు భాష మీద అత్యధిక శ్రద్ధ పెట్టినప్పటికీ,ఈ ప్రాధమిక

దశ లోనే బహు భాషలు నేర్పితే మంచిదని అనుసంధానం లో స్పష్టం చెయబడింది. అన్ని భాషలలో లోనూ, మనోరంజకంగానూ, సంభాషణా పూర్వకం గానూ ఉండే పధ్ధతిలో బోధన ఉండాలి. ఇందులో సంభాషణలు ఉండాలి. అందువలన మొదట్లో ఇతర భషల్లో చదివినా, మాత్రు భాషలో వ్రాయడం ద్వారా మూడవ తరగతి, ఆ తరువాతా, అన్య భాషలు చదవడం , వ్రాయడం సులభతరమవుతుంది.

*— జాతీయ విద్యా విధానం 2020, అధ్యాయం 4.12*

- ఈ సందర్భం గా క్లిష్టమైన శాస్త్రీయ విగ్నానాన్ని, గణితాన్ని, బోధించడానికి ద్విభాషి పాఠ్య పుస్తకాలనూ, ఇతర పాఠ్యసామగ్రిని ,తయారు చెసే ప్రయత్నం చెయ్యాలి. అందువలన విద్యార్ధులు, తమ మాత్రు భాష లోనూ ,ఆంగ్లం లోనూ కూడా ఈ రెండు విషయాలలోనూ అలోచించడానికి, మాట్లాడ డానికి శక్తి కలిగి ఉంటారు.

*— జాతీయ విద్యా విధానం 2020, అధ్యాయం 4.14*

- భారతీయ భాషల బోధనను, పఠనను, పాఠశాల స్థాయి లోనూ, ఉన్నత విద్యా స్థాయి లోనూ, ప్రతీ ఒక్క స్థాయి లోనూ, ఎకీక్రుతం చేయవలసిన అవసరం ఉంది.
- నిత్య జీవితం లో అనునిత్య ఉపయొగించెలా అన్ని భాషలలోనూ, ఉన్నత ప్రమాణాలు కలిగిన పాఠ్య సామగ్రి నిరంతరం అందుబాటు లో ఉండాలి. అందులో పాఠ్య పుస్తకాలు, అభ్యాస పుస్తకాలు, వీడియొలు,నాటకాలు,కవితలు,నవలలు,వ్యాసాలు అన్నె ఉండాలి. అన్ని భాషల్;అ నిఘంటువులు, శబ్ద కోశములు ఎప్పతికప్పుడు నిరంతరం సరి చెస్తూనే (అప్ డెట్ ) చేస్తూనే ఉండాలి. అంతే కాక, వీటికి విశెషమైన ప్రచారం కూడా ఉండాలి. ఎందుకంతే, సమకాలీన్ సమస్యలు, ప్రశ్నలు ఈ భాషలలొ చర్చించ బడాలి. ప్రపంచలమ్ లోని ఇతర దేశాల ద్వారా – ఆంగ్లపెయ, ఫ్రెంచి, జర్మన్, హిబ్రూ, కొరియన్, జపానీ, తదితర భాషలలో ఇటువంటి పఠనా సామగ్రి, ముద్రిత సామగ్రి తయారు చెయడానికి, ప్రపంచం లోని ఇతర భాషలలోకి అనువాదం చెయాడానికి వీలుండాలి. అంతే కాక, శబ్ద కోశములను నిరంతరం సరి చెస్తూనే ఉందడాలి. కానీ తన భాషలను, నిరంతరం ఉపయోగ కరం గా ఉంక్డడానికి పనికి వచ్చె పఠనా సామగ్రిని, ముద్రిత సామగ్రిని తయారు చెసె విషయం లోనూ, శబ్ధకోశములను తయారు చెసే విషయం లోనూ, భారత దేశం ఇంకా త్వరిత గతిని ప్రయత్నాలు చేయాల్సి ఉంది.

*— జాతీయ విద్యా విధానం 2020, అధ్యాయం 22.6*

- భారతీయ బాషలను ఒక క్రమ పద్ధతి లో ఉపయోగించినప్పుడు, అలగే శ్శిక్షణ , అభ్యాసం కొసం ఉపయొగించినప్పుడు, భాషలలో, వికాసం, ప్రచారం సాధ్యమవుతుంది. విభిన్న స్రెణులలో ఉత్తమ కవితలకు, గద్య రచనలకు పురస్కారములను స్థాపించడం వంతి ప్రోత్సాహకాల ద్వారా భారతీయ భాషలలో కవితలు, నవలలు, పాఠ్య పుస్తకాలు, కధలు వంతి ఇతర సాహిత్య ప్రక్రియలు రచించబడతాయి. భారతీయ భాషలలో నైపుణ్యం సంపాదించిన వారికి ఉద్యోగావ కాశాలు ఉండడం, భాషాభివృద్ధికి ఒక కొలత బద్ధ అవుతుంది.

*— జాతీయ విద్యా విధానం 2020, అధ్యాయం 22.6*

*మానవ వనరుల వికాస మంత్రాలయం.*

పత్రాలు మరియు పరిశోధనల విషయమై ఇన్ని సూచనలు ఉన్నప్పటికీ, దాదాపు 62 సంవత్సరాల తర్వాత నేటికీ, ఇది పూర్తిగా అమలు చేయబడుటలేదు. ఎన్ సి ఇ ఆర్ టి. (చూడండి, పేజీలు 51-54) చేసిన రెండు భాషా పరిశోధనలలో రాష్ట్రాల వారీగా మాధ్యమమం (మీడియం ) భాషల రూపురేఖలు అందించబడ్డాయి, చాలా రాష్ట్రాల్లో చాలా భాషలను మాధ్యమ (మీడియం) భాషలుగా ఉపయోగిస్తున్నారు. కాగితంపై, మీడియం భాషల కోసం ఈ సిఫార్సులు మరియు ఫ్రేమ్‌వర్క్‌లు ప్రోత్సాహకరంగా ఉన్నాయి, అయితే అవి ఇప్పటికీ ఇంటి భాష మరియు పాఠశాల భాష మధ్య అంతరాన్ని తగ్గించలేదు. రోజురోజుకూ ఇంటి భాషకు, పాఠశాల భాషకు మధ్య వ్యత్యాసం పెరుగుతూనే ఉంది, మరోవైపు ఆంగ్లం తో సహా భారతీయ భాషల మధ్య అంతరం పెరుగుతూ ఉంది. మానసిక భారం ఎంతగా పెరిగిపోయిందంటే పిల్లల సొంత అవగాహన, భావవ్యక్తీకరణ ఎక్కడో సమాధి అయిపోయాయి. అందుకే

జాతీయ పాఠ్యప్రణాళిక ఫ్రేమ్‌వర్క్ (2005) పాఠశాలలో పిల్లల ఇంటి భాష అర్థం చేసుకునే మాధ్యమంగా ఉండాలనే విషయాన్ని పునరుద్ఘాటించాల్సిన అవసరం ఉంది, తద్వారా పిల్లలు కంఠతా పట్టడం కంటే అర్థం చేసుకుని చదివే దిశలో పయనిస్తారు. విద్య వారికి భారం కాకూడదు, ఆనందకరమైన అనుభవంగా ఉండాలి. సహజంగానే దీని వెనుక కొన్ని భ్రమలు, అనేక గందరగోళాలు ఉన్నాయి.

ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని, NCERT భాషల విభాగం చొరవ తీసుకుని దేశవ్యాప్తంగా ఉన్న విద్యావేత్తలు మరియు ఉపాధ్యాయులతో చర్చను నిర్వహించింది. ఈ చర్చ పాట్నా, వారణాసి, ఉదయపూర్ మరియు ఢిల్లీలలో గోష్టుల (సెమినార్ల)

రూపంలో జరిగింది, ఇందులో పిల్లల స్వంత భాష వారి అవగాహనకు మాధ్యమంగా ఉండాలని అందరూ అంగీకరించారు. కానీ అతిపెద్ద సమస్య దాని అమలు. ఈ దిశగా సమగ్ర సన్నద్ధత అవసరమని కూడా ఈ సదస్సుల ద్వారా తెలిసింది. కేవలం విద్యా పరం గానె కాక, సామాజిక మరియు పరిపాలన ల పాత్ర ల గురించిన స్పృహతో కూడిన తయారీ ఉండాలి. అంతె కాక, అవగాహన మాధ్యమానికి సంబంధించి అవగాహనను పెంపొందించడంలో చురుకైన చొరవ ఉండాలి.

# 2



# భాష - అవగాహన

- **పిల్లల అవగాహన మరియు భాష**
- **గ్రహణశక్తికి ఆధారంగా భాష**
- **భాషా మరియు సామాజిక సమత**
- **పిల్లల ఆత్మ గౌరవానికే ప్రశ్న**
- **సార్ధకమైన విద్య కోసం ప్రయత్నాలు**

భాషకు ,అవగాహనకు దగ్గరి సంబంధం ఉంది, కానీ విద్యలో అవగాహన అవసరం దాదాపుగా తిరస్కరించబడింది. ఇన్నేళ్లలో విద్యారంగానికి సంబంధించిన కొత్త విధానాలు తొలిసారిగా విద్యారంగంలో అవగాహనకు పెద్దపీట వేస్తున్నాయి. ఇంతకు ముందు, అవగాహన అంటే ఏమిటి, అనేది కూడా అర్థం చేసుకోలేక పోయారు. ఒకప్పుడు జ్ఞానాన్ని ఇచ్చి పుచ్చుకునే సంప్రదాయం ఉండేది. కొంతవరకు నేటికీ అలా జరుగుతూనే ఉంది. అయితే ,అన్నింటిలో మొదటిది పిల్లల భాష ఏమిటి అనే అంశంపై మన అవగాహనను బలోపేతం చేసుకోవాలి.

## పిల్లల అవగాహన- భాష

- పాఠశాలకు రాకముందే పిల్లలు భాష ద్వారా ప్రపంచాన్ని అర్థం చెసుకుంటున్నారు.
- పిల్లలు భాష నేర్చుకోరు కానీ మనసులో కల్పన చేస్తారు.
- పిల్లలు తమంతట తాముగా అర్ధం చేసుకునే సామర్ధ్యాన్ని కలిగి ఉంటారు, నిజానికి అర్ధం చెదసుకుంటారు కూడా.
- వారి చుట్టూ బహుళ భాషలు ఉండటం సమస్య కాదు, నిజానికి అది ఒక అవకాశం. ఈ భాషలన్నీ విద్యా గ్రహణలో ఒక సమత్వం తీసుకొస్తాయి. .
- జీవితంతో పాఠ్యాంశాలు, భాషాకలగలిసినప్పుడే సు మరింత సుసంపన్నం అవుతాయి. .
- ఆరేళ్ల బాలిక భాష కూడా చాలా క్లిష్టంగా ఉండవచ్చును. ఆమె అన్నింటినీ వ్యక్త పరచగల భాషా వ్యాకరణాన్ని కలిగి ఉంటుంది. ఆమె పైన మరొక భాషాను మాధ్యమంగా విధించినట్లయితే, ఆమె అవగాహన అంత బలంగా ఉండదు.

*చోమ్‌స్కీ యొక్క (1959 'రివ్యూ ఆఫ్ స్కినర్స్ వెర్బల్ బిహేవియర్' అనే ఈ సమీక్ష ప్రవర్తనావాదం యొక్క పునాదులను కదిలించింది. చోమ్‌స్కీ భాషా సామర్థ్యం అనేది సహజసిద్ధమైనదని, లేకపోతే భాషా విధానాన్ని నేర్చుకునే ప్రకియ సాధ్యం కాదని వాదించాడు. కానీ పియాజెట్ (1962–1983 సి) ఇన్‌హెల్డర్ మరియు పియాజెట్ (1958) మరియు వైగోత్‌స్కీ (1978, 1986) వంటి మనస్తత్వవేత్తలు ఈ రెండు తీవ్రమైన అభిప్రాయాల మధ్య మార్గాన్ని ఎంచుకున్నారు. ప్రవర్తనావాదులకు, అభిజ్ఞా వైఖరికి (చామ్‌స్కీ మరియు ఇతరులు) మనస్సు 'ఖాళీ స్లేట్'గా ఉన్న చోట, భాష ఇప్పటికే మానవ మస్తిష్కం లో ఉంది, అది విశ్వవ్యాప్త వ్యాకరణంగా మిగిలిపోయింది. పియాజెట్ ప్రకారం, భాషా, ఇతర అభిజ్ఞా వ్యవస్థల వలె పర్యావరణంతో పరస్పర చర్య ద్వారా అభివృద్ధి చెందుతుంది.*

*— భారతీయ భాషాల బోధనా ప్రాతిపదిక, పేజీ 8*

## అవగాహన చేసుకోవడానికి భాష ఒక ఆధారం

అవగాహనకి భాషకి ఉన్న సంబంధం గాలికి, దాని తరంగాలకి ఉన్న సంబంధం లాంతిది. ఏ విషయాన్నైనా, మన స్వంత భాషలోనే అర్థం చేసుకుంటాం. భాష లెకొండా ఏ విషయాన్నైనా ఊహించడం కూడా అసాధ్యం. కానీ పాఠశాలల్లో భాషను ఒక 'సాధనం'గా వాడుకుంటున్నారు. మనం ఇప్పుడు ఈ పరిస్థితి ని మార్చే దిశలో పని చేయాలి, అంతే కాకుండ, భాష మాత్రమే మానవ అవగాహనకు అవసరమైన ఒకే ఒక ఆధారం అని ఒప్పించాలి. ప్రస్తుతం మనం ఏం చేస్తున్నాం? దీని గురించి కూడా భాష స్వయంగా మనల్ని హెచ్చరిస్తుంది. వర్తమానం నుండి గతానికి, భవిష్యత్తులోకి వెళ్లడానికి ఇది ఒకే ఒక ముఖ్య సాధనం. నిన్న ఏమిటి? దీని ఆధారంగా మనకు ఇంకా ఏమి కావాలి అని ఊహించవచ్చు. భాష తన గురించి విచక్షణతో నిర్ణయాలు తీసుకునే పనిని చేస్తుంది. మనిషి యొక్క ఈ స్థితిగతులన్నీ అతని పరిస్థితిగతులకు (వాతావరణంలో) అనుగుణంగా సృష్టించబడ్డాయి. అలాగె ఈ సృష్టి యొక్క పని అవగాహన ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. మనిషికి ఈ అవగాహన భాష ద్వారానే ఏర్పడుతుంది. భాష ద్వారానే మనం అర్థవంతమైన భావనలను ఏర్పరచుకుంటాము. సంబంధాలజాలం (నెట్‌వర్క్) ను నిర్మిస్తుంది, ఒకరి స్వంత అనుభవాలకు అర్థాన్ని ఇస్తుంది, ఒకరి స్వంత ఉద్దేశాలను చూడగలదు మరియు ఇతరుల ఉద్దేశాలను అర్థం చేసుకోగలదు. అందువల్ల, మానవ జీవితానికి సార్థకత ఏర్పడటానికి అవసరమైన షరతుగా, భాష అవగాహనా మాధ్యమంగా మారుతుంది.

పిల్లలు వారి మనస్సులో ఇప్పటికే వారి స్వంత భాషా నిర్మాణాన్ని

కలిగి ఉన్నారు. భావనల నిర్మాణం ఈ భాష నుండి ఏర్పడింది. అతను ఒక కొత్త విషయాన్ని చూసినప్పుడు, అతను దానిని తన పూర్వ అనుభవాలతో ముడిపెడుతు మరియు కొత్త లక్షణాలను కనుగొంటాడు. భాష తెలిసి ఉన్న పిల్ల వాడు పెద్దవాడైనప్పుడు తాను ఇదివరకు చూసిన, తెలుసుకున్న వస్తువులను అపరిచిత వస్తువులతో అనుసంధానం చేసుకుని, వాటి గురించి మాట్లాడగలుగుతాడు. ఇది భాష ద్వారానె సాధ్యమవుతుంది. అందువల్ల పిల్లల మదిలో ఉన్న, కొత్త భావనలను వివిధ సందర్భాల్లో ఉపయోగించుకునే అవకాశం కల్పించాలి. అప్పుడే వారికి తమదైన అవగాహన వస్తుంది.

*ఎగురుతున్న నెమలిని చూసి ఒక అమ్మాయి 'కాగా' అంటుంది, నడిచే నెమలిని చూసి 'భౌ భౌ' అంటుంది. ఇందులో ఒకటిన్నర సంవత్సరాల బాలిక భావనలు అభివృద్ధి చెందుతాయి అంటే ఆమె అవగాహనలో ఎగిరేది పక్షి అనీ, నడిచేది జంతువు అనీ ఉంది. ఇంకొక ఆరు నెలల తర్వాత గోడమీద పాకుతున్న బల్లిని 'పల్లి' అని పిలుస్తుంది, తల్లి 'కాగా' అని పిలిస్తే ఆశ్చర్యం పడుతుంది. . ఇప్పుడు ఆ తేడా మరింత స్పష్టమైంది. ఇది పిల్లలు నేర్చుకునే మార్గం. ఇలా అర్థం చెసుకుంటూనే వాళ్ళు నేర్చుకుంటారు. ఏదో ఒకటి చూసి పిల్లలు తరచుగా అడుగుతారు – 'ఇది ఏమిటి?' అని. వారు ఇక్కడ పదాలు కాదు కానీ విషయం గురించి అడుగుతున్నారు. పిల్లలు మొదట మాట్లాడట్రం పారంభించిన భాష లోనే అన్నీ అర్థం చేసుకుంటారు, అర్థాలు తీస్తారు. వారికి దాని అర్థం ఏమిటో, మనం అర్థం చేసుకోవాలి.*

*— एक प्रतिभागी*

## భాష -సామాజిక సమత్వం

మానవుని జీవితం , భాష, సామాజిక జీవితాలతో లోతుగా పెనవేసుకుని ఉంటాయి. ఈ సృష్టిలో ఇవి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి . పిల్లవాడు తన అనుభవాలను భాష ద్వారా సమ్యోగించి , వాటిని అర్థవంతం చేస్తాడు. ఈ ప్రక్రియ ఒక భాష ద్వారా జరుగుతుంది. ఈ భాష పిల్లలు ఇళ్ళలో మాట్లాడుకునె భాష కావచ్చు, లేక మాతృభాష కావచ్చు. అంటే, సృజన లేక కల్పనలో మొదటి ప్రయత్నం సొంత /మాతృ భాషాలో ప్రారంభమవుతుంది. ఎందుకంటే కొన్ని భావనలు, ఆంతరంగిమైన శబ్దాలు వారి స్వంత భాషలోనే వస్తాయి.

ఒక పిల్లవాడు మొదటిసారి పాఠశాలకు వచ్చినప్పుడు, అతను తన స్వంత భాషాలో మాట్లాడకూడదని, ఉపాధ్యాయులు సూచించిన భాషాలోనే మాట్లాడాలని బోధిస్తారు. అతను ఇంతవరకు ఎప్పుడూ ఆ భాషలో మాట్లాడ లెదు, సరికదా, ఆలోచించ లేదు కూడ. దీని ఫలితం

చాలా ప్రమాదకరం గ ఉండగలదు. మనం గుర్తు ఉంచుకోవలసిన విషయం ఏమిటంటే పిల్లవాడు తన మాతృభాష లోననే కల్పన చేసుకుంటాడు; ఆ భాషాలో తన అనుభవాలను అబివ్యక్తీకరించ డానికి ప్రయత్నం చేస్తాడు.

విద్యా బోధనలో పిల్లల మాతృభాషని తిరస్కరించడం అంటే పిల్లలను తిరస్కరించడమే కాదు, సామాజిక సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని, వారి స్వేచ్ఛను తిరస్కరించడం అవుతుంది. ఈ ధోరణి ఒక 'నిశ్శబ్ద సంస్కృతి'కి దారి తీస్తుంది అలాగే దసమాజం లొ ఒక్ ఆక్రమణ తత్వానికి దారి తీస్తుంది. ఎందుకంటే పదాలు ఉపయోగించలేనప్పుడు, ఇంకొక ఇతర మార్గలను తెరవాల్సి వస్తుంది; ఈ మార్గాలు అనుపయోగం కూడా అవ్వచ్చును. ఇతరుల పత్ల సహనం , సహిష్ణుతా భావం పిల్లలో పెనమ్పొందించాలంటె, పిల్లలకి వారి భాషలొ అలోచించడానికి, మాట్లాడడానికి, చదవడానికి, వ్రాయడానికి అవకాశం కలిగించాలి. గాంధీ గారు ఇప్పటికి సుమారు వంద సంవత్సారాల క్రితం (1909 లో) "హింద్ స్వరాజ్" అనే తన పుస్తకాన్ని, ఇంగ్లీషులో కాక తన మాతృభాష అయిన గుజరాతీ లోనే రచించారని చెప్పడం ఇక్కడ అసందర్భం కాదు.

మన విద్యా విధానం కొంతమంది మాట్లాడే (మాతృ) భాషలని అంగీకరిస్తే మరి కొంతమంది మాట్లాడే భాషలని నిరాకరిస్తుంది. అందువలన ఈ నిరాకరణ అనేది విద్య ప్రాప్తించగలిగిన ఒకే ఒక సాధన్నాన్ని తిరస్క్రించడం అవుతుంది. కొత్త యంత్రాలను తయారు చేయడం, కొత్త పరిశోధనలు చేయడం, సమజాం గురించి కొత్త పద్ధతి లో అలోచించడం -ఇవన్నీ, మన స్వంత భాషాలలో ఆలోచించగలిగినప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని మనం గమనించాలి. ప్రతీ పాఠశాల భాషను బొధనకి అనువైనదిగా చేస్తేనే ఇది సాధ్యమవుతుంది.

## పిల్లల అత్మ గౌరవాన్ని గురించిన ప్రశ్న

వేరు వేరు భాషా విధానాలు కలిగి ఉన్న రెండు పాఠశాలలను ఊహించండి- ఒకటి- పిల్లవాడు పాఠశాలకు రాగానే, అతను మాతట్లాడిన భాష- అది అతని స్వంత భాష అయినా, గిరిజన భాషా అయినా, లేదా అతని ఇంట్లో మాట్లాడే భాష అయినా, తరగతి గదిలో సహజ,గా, పూర్తి సౌలభ్యంతో, గౌరవంతో అంగీకరించబడ్డాడు. అతను తన భాషాలో మాట్లాడే విధానాన్ని ఎవరూ తప్పు పట్టరు;, అతన్ని 'పల్లెటూరి వాడ'ని అని అగౌరవ పరచరు. అతడు తన భాషలో తన తండ్రిని, తాతని లేదా ఏ పెద్దనైనా 'నువ్వు ' అని పిలవ్వ చ్చు . పాఠశాలలొ ఉపాధ్యా యుడిని కూడా 'నువ్వు ' అని మాట్లాడవచ్చు ను. అది అతని ద్దుష్టి లో అవమానం

కాదు; అందువలన అతడిని ఎవరూ అవమానించరు. అతన్ని పల్లెటూరి వాడని ఎవరూ పక్క కి తోసెయ్య రు. ఈ పాఠశాల క్రమంగా ఆ పిల్ల వాడికి విశాల ప్రపంచంతో, ప్రపంచ జ్ఞానంతో సంబంధం పెరగడానికి ప్రాంతీయ భాష వైపు తీసుకువెళ్ళ డానికి ప్రయత్ని స్తుంది. అతని ఆత్మ గౌరవం, ఆత్మ విశ్వా సం దెబ్బ తినకుండా క్రమ క్రమంగా ఈ పని జరుగుతుంది. ఈ పాఠశాలలో పిల్లల ఇదివరకె నేర్చు కున్న విషాయాలకి గుర్తింపు దొరుకుతుంది. ఇక్క డ పిల్లవాడు మాతృభాష లో నుండి ప్రాంతీయ భాష కు సులభంగా సహజం గా మారగలడు.

రెండవది- పాఠశాలలో పిల్లవాడు ప్రవేశించిన వెంటనే, అతని విద్య విదేశీ భాషాలో ప్రారంభమవుతుంది. అక్కడ అతని నోటి నుండి తన భాష లో ఒక మాట మాట్లడగానే, అతన్ని పల్లెటూరి వాడని ఎగతాళి చేస్తారు. ఈ పాఠశాల పిల్లల మాతృభాషను (స్వంత భాషాను) అంగీకరించదు. ఈ రెండు పాఠశాలలను, వాటి లోని పిల్లలను పరిశీలిస్తే, మొదటి పాఠశాల నుండి బయటకు వచ్చే పిల్లవాడు పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉంటాడని తెలుస్తుంది. తన మూలాలతో ముడిపడి ఉన్న ఈ పిల్లవాడి మనసులో ద్వేషం లేదా న్యూనతా భావాలు ఉండవు. ఈ చిన్నారికి ప్రాంతీయభాశ మీద, ఆంగ్ల భాష మీద కూడా తగిన పట్టు ఉంటుంది. కానీ రెండవ పాఠశాల నుండి వచ్చిన పిల్లల స్వంత భాషను తిరస్కరించడం వలన ఆత్మవిశ్వాసం కోల్పోతారు. అంతేకాక భావ వ్యక్తీకరణకు బదులుగా సరైన ఉచ్చారణమీద, వ్యాకరణం మీద అతని దృష్టి మళ్ళుతుంతుంది. ముందుకు వెళ్లి, అతడు విషయాల గురించిన ఆలోచనలు వదిలేసి, భాషను పదును పెట్టడం లో నిమగ్నమై పోతాడు.

*దుమ్కా ప్రాంతంలో అక్షరాస్యత ప్రచారం సందర్భంగా హిందీలో పాఠ్యపుస్తకాలు (పెద్దల కోసం) తయారు చేయబడ్డాయి. పుస్తకాలు చాలా బాగున్నాయి కానీ అవి ఎవరికీ, ఏ మాత్రం అర్థం కాలేదు. అప్పుడు స్థానిక ప్రజల సహాయంతో కొత్త రీడింగ్ మెటీరియల్ తయారు చేయబడింది. ఇది చాలా ప్రజాదరణ పొందింది. ఈ పుస్తకాలు సంథాలీ భాషాలో రూపొందించబడ్డాయి. తొలిదశలో అయితే బాగానే ఉంటుందని, తర్వాత వ్యావహారిక (ప్రజాదరణ) భాషను చేర్చాల్సి ఉంటుందని కొందరు చెప్పారు.*
*ఈ అనుభవాన్ని పాఠశాలలలో విద్యా బోధన లో కూడా ఉపయోగించాలి, అంటే అవగాహనను పెంపొందించడానికి వారి స్వంత(మాతృ)భాష, తరువాత క్రమంగా ఎక్కువ మంది మాట్లాడే భాష లేదా వ్యావహారిక భాష వాడాలి*

*- పాల్గొనిన ఒక వ్యక్తి*

పిల్లలు తమ చుట్టుపక్కల పరిసరాలను, తమ చుట్టూ ఉన్న మొత్తం ప్రపంచాన్ని అర్థం చేసుకుంటారు- పాఠశాలకు ఒక ఆత్మ గౌరవం తో వస్తారు. పాఠశాలలో పిల్లల(మాతృభాషా)ఇంటి భాషా తిరస్కరణకు గురైతే, ఇప్పటి వరకు ఆ పిల్లవాడు ఎదిగిన భాష తిరస్కరణకు గురవుతుంది. పిల్లవాడు తన గుర్తింపును ఏర్పరచుకున్న భాషా, దాని ద్వారా ప్రపంచం గురించి అవగాహన ఏర్పడుతుంది. దానిని తిరస్కరించడం అంటే అతని మాతృభాషను తిరస్కరించడమే కాదు, దాని ఆధారంగా అతదు ఏర్పరచుకున్న అవగాహనను తిరస్కరించడం అవుతుంది. . కాబట్టి మనం పిల్లల భాషను అంగీకరించాలి. అతని భాషకు కూడా కొన్ని పరిమితులు ఉంటాయి; అందుచేత , మనం ఆ పరిమితులను కూడ అంగీకరించాలి. ప్రారంభ దశలో అతని స్వంత భాషలో చదవడానికి (అర్థం చేసుకోవడానికి) అవకాశం ఇవ్వాలి. క్రమంగా అది రాష్ట్ర భాష తోనూ, విస్తృత జ్ఞానం యొక్క పరిధితో అనుబంధించబడాలి. ఈ ప్రయత్నంలో, ప్రాంతీయ భాషలను వారి స్వంత భాషా ద్వారా ప్రభావితం చేయడానికి అనుమతించవలసి ఉంటుంది. ఈ ప్రయత్నం కొత్త విషయాలను సరిగ్గా అర్థం చేసుకోవడంలో సహాయపడుతుంది. అంతేకాక చదవడంలోనూ, నేర్చుకోవడంలోనూ ఆత్మవిశ్వాసం, ధైర్యం కనబడతాయి. పిల్లలు మొదట మాట్లాడటం ప్రారంభించిన భాష లోనే వారి అవగాహన ఏర్పడుతుంది,దానినుంచే వారు అర్థం చేసుకో గలుగుతారు. ఈ అవగాహనకి పిల్లలకి ఎంత విలువ అయినదో , ఆ అవగాహనా మాధ్యమపు విలువ మనం అర్థం చేసుకొవాలి. దీనికొసం మనం క్లాసులో కొత్త తరహాగా తయారవ్వాలి-.

*స్వరాజ్యం గురించి పరాయి భాషాలో మాట్లాడుకోవడం ఎంత బాధాకరం? బ్రిటీష్ వారు తిరస్కరించిన విద్య మనకు అలంకారంగా మారుతుందిదన్నది తెలుసుకోవలసిన విషయం. వరు ఏది మర్చిపొయారో దాన్నే మనం అజ్ఞానం కొద్దీ పట్టుకుని వేలాడుతున్నాం. అందులోనే మన భాషల ఉన్నతి కోసం ప్రయత్నిస్తున్నాం, వేల్స్ ఇంగ్లాండ్‌లోని ఒక చిన్న పరగణా; అక్కడి భాష, ధూళి వలె అల్పమైనది; గణన లో కి రానిది. అలాంటి భాష మళ్లీ పుంజుకుంటున్నది.*

*వేల్స్ పిల్లలు వేల్స్ భాషాలోనే మాట్లాడాలన్నే పయత్నము అక్కడ జరుగుతోంది. ఇందులో ఇంగ్లండ్ కోశాధికారి లాయిడ్ జార్జ్ కీలక ప్రాత పోషిస్తున్నాడు. మరి మన పరిస్థితి ఎలా ఉంది? ఒకరికొకరు ఉత్తరాలు రాసుకుంటాం, కాని అది కూడ ఆంగ్లములో తప్పులతో రాసుకుంటాం.... మన మంచి మంచి ఆలోచనలను వ్యక్తపరిచే సాధనం ఆంగ్లం. ... ఇలాగే కొనసాగితే రాబోయే తరం మనల్ని ధిక్కరిస్తుందని నా నమ్మకం. అది శాపంగా మారి మన ఆత్మలను వేధిస్తుంది.*

*మన భాషలన్నింటిని ఉజ్జ్వలంగానూ,అద్భుతంగానూ మార్చాలని నేను భావిస్తున్నాను. మన స్వంత (మాతృ)భాషలో విద్యను నేర్చుకోవాలి, అది ఏ విధంగా ఉండాలనే దాని గురించి మరింత వివరించడానికి ఇది చోటు కాదు. మనకు ఉపయోగపడే ఆంగ్ల పుస్తకాలను మన భాషలోనికి ,అనువదించవలసి ఉంటుంది.*

*— హింద్ స్వరాజ్ నుండి*

- కాలం, భాష ,అవగాహన నిత్యం మారుతూ ఉంటాయి. ఈ మార్పు ప్రక్రియను ద్రుష్టిలో ఉంచుకుని అర్థం చేసుకోవడానికి మనం అవకాశాలను ఇవ్వాలి.
- ప్రపంచం నలుమూలల నుండి భాషలను నేర్చుకునే సామర్థ్యంతో పిల్లవాడు పుడతాడు. అతని ఈ సామర్థ్యాన్ని తరగతి గదిలో గౌరవించాలి.
- పిల్లల భావనలకీ, అనుభూతులకీ వాట్తిని వారు అర్థం చెసుకునే భాషకీ తప్పనిసరిగా స్థానం కల్పించాలి.
- పిల్లలకి శబ్దములతో ఆడుకునే అవకాశాలు ఇవ్వాలి.
- శబ్దాలకి తమ స్వంత అర్థాన్ని కల్పించడానికి మనం వారికి అవకాశాలు ఇవ్వాలి.
- ఉపాధ్యాయుడు లేకుండా అవగాహన చేసుకోవడానికి ఒక పద్ధతిని రూపొందించాలి.
- పాఠ్య సామగ్రిని (టెక్స్ట్ మెటీరియల్స్) మరింత వివరంగా మార్చాలి.
- అనువాదాలను యాంత్రికం కాకుండా సృజనాత్మకంగా మార్చాలి.
- సందర్భం లేని భాష నేర్పే ప్రయత్నాన్ని విరమించుకోవాలి. అంటే క, ఖ, గ, ఘ లు లేక ఎ, బి, సి, మాత్రమే భాష (కేవలం అక్శరాలు నేర్పడమే) అనే భ్రమను తొలగించాలి.
- భాష అనేది పిల్లల అత్మ గౌరవం, సంస్కృతి, వికాసాలతో ముడిపడి ఉంటుంది.
- భాష పురోగతికి మాధ్యమం.
- పిల్లలు ఏదైనా కొత్తవస్తువుని దాన్ని చూసినప్పుడు, దానిని భాషతో ముడిపెట్టి చూస్తాడు.
- అనుభవాలను వివరించడానికి, విశ్లేషించడానికి భాష ఒక ఆధారం.
- మాట్లాడలేని పిల్లలకు కూడా భాష ఉంటుంది. హిందీ భాష లోనికి స్థానిక భాషా ప్రవాహం స్వేచ్ఛగా రావడానికి ఉపాధ్యాయులు ప్రత్నించాలి. అది ఉచ్చారణ కావచ్చు, వాక్య నిర్మాణం కావచ్చు లేదా సామెతలు, జాతీయాలు కావచ్చు. దీని వలన ఇటు హిందీభాష, అటు స్థానిక భాషలు రెండూ బలోపేతం అవుతాయి.

## అర్థవంతమైన బోధనా ప్రయత్నాలు

పిల్లలపై ద్వితీయ భాషా లేదా ప్రాంతీయ భాషను రుద్దడం ద్వారా మన విద్యావ్యవస్థ 'నిశ్శబ్ద సంస్కృతి'కి జన్మనిచ్చింది. దీనీ వలన పిల్లల అవగాహన యొక్క అన్ని తలుపులను మూసివేయడానికి ప్రయత్న జరిగింది. (సామర్థ్యం తగ్గపోతుంది) . అనేక ద్వీపాలతో కూడిన ఒక చిన్న దేశం ఉంది – పాపువా గినియా: నాలుగు వందలకు పైగా భాషల్లో ప్రాథమిక విద్యను అందించవచ్చని ఈ దేశం తన భాషా విధానం ద్వారా నిరూపించింది. ఈ దేశం భాషను, అవగాహనకి వాహికగ ఉపయొగించడ్నికి ప్రయత్నించింది. పిల్లలు తమ స్వంత (మాతృ)భాషను ఉపయోగించి ఆంగ్లం తో లేదా మరే ఇతర భాషనైనా నేర్చఉకోడానికి ప్రయత్నించారు. మనం కూడా ఈ దిశగా ప్రయత్నాలు చేయాలి. ప్రాథమిక విద్య విషయంలో జపాన్, కొరియా, క్యూబా, ఫిన్లాండ్, కెనడా వంటి దేశాల భాషా విధానాన్ని మనం అనుసరించాలి. భాష కారణంగా పిల్లలు వెనకబడరాదని కెనడా గట్టి ప్రయత్నం చేసింది. ఇక్కడ విద్యాహక్కు చట్టంలో మాతృభాషలో విద్యాభ్యాసం అనే అంశాన్ని పెద్దపీట వేశారు. పిల్లలకు మెరుగైన విద్య కోసం అది అర్థవంతంగా ఉండటం అవసరం.

విద్య పిల్లలకు వారి సామర్థ్యాలపై విశ్వాసం కలిగించేలా మనం కూడా ప్రయత్నించాలి. అటువంటి విద్య పిల్లల మొదటి(తొలి) అంటె మాతృభాషలో మాత్రమే ఇవ్వబడుతుంది. మాతృభాషలో ఎంతటి సమృద్ధి ఉంటె ఇతర భాషలు నేర్చుకోడం అంత సులభతరమౌతుందని భాషావేత్తలు అంటారు.

* * *

# 3

# బహుభాషత్వం



- **బహుభాషల యొక్క ఉద్దేశ్యం**
- **పిల్లల భాషా సామర్థ్యం**
- **సార్వ త్రిక వ్యా కరణం యొక్క పరికల్పా న**
- **బహుభాషాత్వం -అల్ప సంఖ్యా కుల భాషలు, గిరిజన భాషలు**
- **బహుభాషాత్వం - దక్షిణ భారత భాషలు**
- **బహుభాషాత్వం -ఆంగ్ల తరగతి గది**
- **బహుభాషా తరగతి గది**
- **బహుభాషాత్వం - సవాళ్లు**

ఒకరోజు ఒక ఊరిలో చాలా హడావిడిగా ఉంది. విషతయమేమిటంటే అక్క డకి ఒక గొప్ప ఖగోళ శాస్త్రవేత్త వచ్చా డు. అతనికి నక్షత్రాల గురించి చాలా తెలుసునట. అతడు రెండు రోజులు ఊరి వారి ఆతిథ్యం పొందుతూ ఆకాశం వైపు చూస్తూ ఉండిపోయాడు. మూడోవ రోజు అతను ఎక్క డ కనిపించలేదు. ప్రజలు అతనని వెతకటం ప్రారంభించారు. తీరా దొరికితే ఎక్క డ దొరికాదంటే ఒక బావిలో దొరికాడు. అప్పు డు ప్రజలు అతని గురించి ఇలా అనుకున్నా రు-'నేల మీద నడిచే మార్గమే తెలియని వానికి ఆకాశం గురించి ఏమిటి తెలుస్తుంది? ఈ వృత్తాంతం పిల్లల (మాతృభాష) విద్య కు సంబంధించి చాలా అర్ధవంతమైనది.. మనము పిల్లల స్వంత అవగాహనను బలంగా చెయాలి. ఈ ప్రక్రియలో, విద్యా ప్రపంచంలోఅమలు చెయాగలిగిన సూత్రాల గురించి మాట్లాడాలి. వాటిని అమలు చేయాలి. దీని వలన ప్రాధమిక బోధన కి అవసరమైన మార్గాలను అన్వే షించాలని స్ప ష్టమవుతోంది. ఆ మార్గాలలో బహుభాషాత్వం కూడ ఒకటి.

## బహుభాషాత్వం యొక్క ఉద్దేశ్యం

బహుభాషాత్వం మన జీవితంలోనూ, సంస్కృతి లోనూ ఒక ముఖ్య మైన భాగం. మన సంస్కృతి మన ఆత్మ గౌరవం తో ముడిపడి ఉంది. మనమందరం బహుభాషాపరులం. మన ఈ బహుభాషాత్వం మనం ఇతరులతో కలవడానికి, వారిని అర్ధం చేసుకోవడానికి సహాయపడుతుంది. ఈ రోజుల్లో ప్రజలు ఒక దేశం నుండి మరొక దేశానికి పోతున్నా రు; అంతే కాక అక్క డి వారి ఆర్థిక, సామాజిక

జీవితంలో కూడా తమకి స్థానం ఏర్పరుచుకుంటున్నారు. కాబట్టి ఈ కాలంలో ఒక దేశం, ఒక భాష, ఒకే సంస్కృతి అనే భావనకు స్థానం లేదు. ఇలా ఆలోచించడం అర్థరహితంగా ఉండటమే కాకుండా ఈ విశాల ప్రపంచపు జ్ఞానానికి కళ్ళు మూసుకున్నట్లే అవుతుంది.

మనము ఈ విషయాన్ని అర్థం చేసుకుంటాము, నిజ జీవితం లో చాలా ఉపయోగిస్తాము కూడా. ఈ విషయం పిల్లల జీవితానికి సంబంధించినది అన్న విషయం కూడా ఎవరూ కాదనలేరు. అలాంటప్పుడు పిల్లలను బహుభాషాత్వం నుంచి ఎందుకు దూరంగా ఉంచుతున్నాము? పిల్లలను అర్థం చేసుకోవడానికి, వారితో సంబంధాలను ఏర్పరచుకోవడానికి, వారిని పాఠశాల తో అనుసంధానించడానికి, వారు ఇళ్ళల్లో మాతట్లాడుకునె బాషని, పాఠశాలలో భాషకి మధ్య ఒక వారధిని నిర్మించడానికి బహుభాషాత్వం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

పిల్లలకి వాళ్ళ మాతృభాషతెలుసు; వారి చుట్టుపక్కల వాతావరణంలో అ భాష వాడబడటం కూడా వాళ్ళు గమనిస్తారు. ఇప్పుడు చెయ్యాల్సింది ఏమిటంటే, వారి భాషకి ఒక గట్టి పునాదిని కల్పించి, వారి భాషకి, మరొక భాషకి వారధిని నిర్మించడం. ఈ విధంగా, పిల్లలు సులభంగా విద్యను పొందగలిగేలా వారికి మరో రెండు లేదా మూడు భాషలను అందుబాటులో ఉంచవచ్చు.

మనిషికి వెన్నెముక దన్ను ఎలా నిరంతరం కావాలో అలాగ మాతృభాష వినియోగం సాగాలి. మనం రాయడం, చదవడం ఒకసారే నేర్చుకుంటాం. ఈ నైపుణ్యాన్ని మాతృభాషలో స్థిరీకరించినట్లయితే, ఇతర భాషలలో చదవడం, వ్రాయడం చాలా సులభం అవుతుంది.

## పిల్లల భాషా సామర్థ్యం

*పిల్లలందరూ నాలుగు సంవత్సరాల వయస్సులో బహుళ భాషలు నేర్చుకోగలరు.*

X X X

*భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 29 చెబుతోంది – "మన భాష మరియు సంస్కృతిని రక్షించే హక్కు ఉంది." ఆర్టికల్ 30 మరియు 350A కూడా ఈ సందర్భంలో ఆయా భాషల పరి రక్షణ, ప్రాముఖ్యత గురించి మాట్లాడుతున్నాయి.*

చాలా మంది పిల్లలు పాఠశాలకు రాకముందే ఒక భాష మాత్రమే కాకుండా చాలా భాషలను నేర్చు కుంటారు. పాఠశాలకు రాకముందే పిల్లలికి సుమారు ఐదువేలు , అంతకంటే ఎక్కు వ పదాలు తెలిసి ఉంటాయి. . అందువల్ల బహుభాషాత్వం అనేది మన గుర్తింపుని, ఆత్మ గౌరవాన్ని నిర్ణయిస్తుంది. మారుమూల

గ్రామం లో ఉండి, కేవలం ఏదో ఒక భాష మాత్రమే మాట్లాడ గలిగి, 'ఏక భాషావేత్త' అని పిలవబడే వ్యక్తి కూడా అనేక సంభాషణాత్మక పరిస్థితులలో సరైన భాషను ఉపయోగించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాడు! బహుభాషాత్వం, జ్ఞానాభివృద్ధి, సామాజిక సహనం, వికేంద్రీకృత ఆలోచన మరియు విద్యావిషయక సాధనతో ముడిపడి ఉందని అనేక అధ్యయనాలు నిరుపించాయి.

భాషాశాస్త్ర పరంగా మనం మాట్లాడే అన్నీ భాషలు, గిరిజన భాషలు, కలగలుపు భాషలు, ఇవన్నీ ఒకటే; ఇవన్నీ ఒకే రకంగా శాస్త్రీయత కలిగి ఉంటాయి. భాషలు ఒకదానికొకటి దగ్గరగా ఉంటాయి. అంతె కాక, తమదైన విశిష్టత కూడా కలిగి ఉంటాయి. బహుభాషా తరగతి గదిలో, బోధనా పద్ధతిలో భాగంగా పిల్లల భాషా వైవిధ్యాన్ని పరిగణనలోకి తీసుకుని, ప్రతి పిల్లల భాషను గౌరవించడం మరియు భాషను బోధించడం ఖచ్చితంగా అవసరం.

## సార్వత్రిక వ్యాకరణం యొక్క భావన

భాషను బోధించే సందర్భంలో భాషావేత్తలు కూడా ఇదే మాట చెబుతారు. ప్రతి భాషలో అచ్చులు, హల్లులు ఉంటాయి. ప్రతి భాషకు ఒక విశేషత ఉంటుంది; అన్ని భాషలు ఒకే రకంగా ఉండవు. ప్రతీదీ ఒక రకంగా అద్వితీయమైనదే. ఉదాహరణకు "నేను నా అభిప్రాయాన్ని చెప్పడానికి ప్రయత్నిస్తున్నాను". 'నేను ప్రయత్నిస్తున్నాను'; ''మీరు తినడానికి ప్రయత్నించండి, 'ప్రయత్నించి చూడండి'. ఇక్కడ అన్ని వాక్యాలలో 'ప్రయత్నించు' అనె మాటను వాడిన సందర్భం మారుతోంది. పర్యాయపదాలు ఎల్లప్పుడూ ఒకే అర్థాన్ని ఇవ్వలేవని , ఈ ఉదాహరణ నుండి స్పష్టమవుతుంది. రెండు లేదా అంతకంటే ఎక్కువ భాషల్లో పరిజ్ఞానం ఉన్న వ్యక్తికి ఒకే వ్యవస్థ ఉన్న ఒక భాష యొక్క రెండు భాగాలు అర్థమవుతయి; అంతేకాక, వివిధ భాషల విభిన్న వ్యవస్థల విభిన్న భాగాలను కూడా అర్థం చేసుకోగలడు. "పిల్లవాడు బాటిల్ పగలగొట్టాడు." ఇది, తెలుగు, ఇంగ్లీషు-ఏ భాషా వ్యవస్థకు చెందిన వాక్యం? ఇది రెండు భాషలకీ చెంద వచ్చును. "ముందే

*నాగాలాండ్‌లో ఆంగ్లము ను ప్రభుత్వ అధికారిక భాషగా చేసినప్పటికీ, ప్రజల అవసరాన్ని బట్టి ప్రాథమిక స్థాయిలో (విద్య) గిరిజన భాషలు కూడా ఆమోదించబడ్డాయి. ఒక భాష అయితే ఎం.ఏ వరకు బోధించ బడుతుంది. పిల్లలకు వారి భాషలోనే బోధించేందుకు సర్వశిక్షా అభియాన్ ద్వారా ప్రయత్నాలు జరుగుతున్నాయి.*

నాల్ మెయిన్ నీ జా సక్ది." (నేను అబ్బాయితో వెళ్ళలేను.) పంజాబీలో 'ముండే' తో 'దే' అనె అక్షరం పెట్టనవసరం లేదు. ఈ భాషలన్నింటికీ వాటి స్వంత వ్యవస్థలు ఉన్నాయి. పిల్లలు తమ చుట్టూ ఉన్న మాట్లాడే భాషలోని శబ్దాలు, పదాలు, వాక్య నిర్మాణం, వారంతట వారే నేర్చుకుంటారు. రెండు భాషల మధ్య వ్యత్యాసాన్ని కూడా అర్థం చేసుకుంటారు, భాషల నిర్మాణ క్రమాన్ని కూడా తెలుసుకుంటరు. ఉదాహరణకు, మైసూర్‌కు చెందిన వ్యక్తి 'కంగి'(దువ్వెన) ని 'కాంగీ' అని పలుకుతాడు. భాషల అమరికను మనం గుర్తిస్తే, నేర్చుకోవడంలో ఉన్న ఇబ్బందులను మనం సులభంగా అర్థం చేసుకోవచ్చు. రెండు లేదా అంతకంటే ఎక్కువ భాషలు తెలిసి ఉన్న వ్యక్తికి ఒక శరీరం లో రెండు ఆత్మలు ఉన్నట్లు లెక్క. అది 'అభివృద్ధి'లో భాగమే. భాష నశిస్తే దానితో పాటు సంస్కృతి కూడా కనుమరుగవుతుందన్న విషయం గుర్తుంచుకోవాలి. ఆఫ్రికాలో ఒక భాష అంతరించిపోవడం వల్ల ఒక సంస్కృతి వినాశనానికి దరికి చేరుకుంది. కానీ జనం సమయానికి మేలుకున్నారు.

## బహుభాషాత్వం- అల్పసంఖ్యకుల, గిరిజనుల భాషలు

అల్ప సంఖ్యాకులు మాట్లాడే భాషల పిల్లలు సాధారణంగా పాఠశాలల్లో ఉండరు. బహుభాషాత్వం పట్ల గౌరవం ఉంచి, మనం ఆ పిల్లలందరినీ పాఠశాల (విద్య) పరిధిలోకి తీసుకురావచ్చు. బహుభాషాత్వం నేపథ్యంలో, భాషాపరమైన అల్ప సంఖ్యాకులకు వారి స్వంత భాషలో ప్రాథమిక విద్యను పొందే హక్కు ఉంది. భాషా పరిరక్షణ కోసం ఒక ఏజెన్సీని కూడా ఏర్పాటు చెయ్యాలి. మైనారిటీ భాషా ఆయొగ్ ఏర్పాటు చేయబడింది, దాని ప్రకారం ఇప్పుడు పరిస్థితి ఏమిటంటే కొన్ని భాషలు అల్ప సంఖ్యక భాషలు కానప్పటికి ఇంకా విద్యా పరిధి నుంచి దూరంగానే ఉన్నాయి.

గిరిజన పిల్లలను ముందుకు తీసుకురావడానికి బహుభాషాత్వం గురించి మాట్లాడినట్లు పరిశోధనలు కూడా చెబుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాలలో గిరిజన పిల్లలు పాఠశాలకు వచ్చినప్పుడు, వారికి కొత్త భాష వస్తుంది, అది అస్సామీ అయినా లేదా మరే ఇతర భాష అయినా. వారు కూడా ప్రధాన స్రవంతిలో కలిసిపోవాలనే లక్ష్యంతో పాఠశాలకు తీసుకువస్తారు. వారి భాష చెంజు లేదా ఇతర భాష అయినా అవ్వచ్చు. ఫలితం ఏమిటంటే, వారి స్వంత సంస్కృతిపై అవగాహన ఏర్పడిన భాష నుండె వారు దూరం అయిపోతారు.

## బహుభాషాత్వం - దక్షిణ భారతీయ భాషలు

దక్షిణ భారతదేశంలో ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి వారి స్వంత భాష అయిన తమిళం, కన్నడ, తెలుగు లేదా మలయాళం, అది కాకుండా ఆంగ్లం వస్తే సరిపోతుందని ఒక అభిప్రాయము ఉంది. అప్పుడు, త్రిభాషా సూత్రం ప్రకారం, మూడవ భాష అయిన హిందీ చదవడం వారికి భారంగా ఉంటుంది. అన్ని రాష్ట్రాలకు వారి స్వంత అధికార భాష ఉంది. పిల్లలకు వారి వారి ఇతర స్వంత భాషలు ఉన్నాయి. అదికాక, మూడవ భాషగా ఆంగ్లం ఉండనే ఉంది. ఇన్ని భాషలు ఉన్నప్పటికీ ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఎందుకు బోధించాలీ అనే ప్రశ్న ఇప్పుడు తలెత్తవచ్చు .

ఈ సందర్భం లో చాలా మంది పిల్లలు ఐదో తరగతి తర్వాత చదువు మానేయడం గమనించవలసిన విషయం. వారికి తమ మాతృభాష ముందే తెలుసు. అందుకే ఐదోతరగతి వరకు చదువు మాతృభాషలో ఉంటే చదువు సులువవుతుందని, లేకుంటే ఐదేళ్లు వేరే భాష నేర్చుకునే పనిలో ఉండి వారి ఐదేళ్ళ చదువు సార్ధకమవ్వదు. త్రిభాషా సూత్రం బహుభాషా భావన కాదు, విధానమూ కాదు. దీన్ని ఒక కార్యక్రమము (ప్రోగ్రామ్) అని పిలవవచ్చు. ఇందులో వివిధ భాషలలోని వైవిధ్యాన్ని పునః పరిశీలించవచ్చు; ఇది బహుభాషాత్వం వలన మాత్రమే సాధ్యమవుతుంది.

## బహుభాషా త్వం - ఆంగ్ల తరగతి

మన భాషలన్నింటిని సుసంపన్నం చేయగల బహుభాషలను మాట్లాడగల వారిని తయారు చేయడం ఆంగ్లా భాషా బోధన యొక్క లక్ష్యం ; ఇది ఆమోదించబడిన జాతీయ విధానం. కాబట్టి ఇంగ్లీష్ ఏ తరగతిలో ప్రారంభించినా, (I - III లేదా IV లేదా V/VI). అర్థవంతమైన పరిస్థితుల్లో బోధించాలి. కానీ సాధారణంగా ఆంగ్ల భాష తరగతి గదిలోకి మాతృభాష రహస్య చొరబాటుదారు లాగా ప్రవేశిస్తుంది. సమాధానాలు రాయిస్తున్నప్పుడు, ఉపాధ్యాయులు ఏకకాలంలో అనువాదం చేస్తూ, వ్యాఖ్యానం చెబుతూ ఉంటారు. అవగాహనను పెంపొందించడానికి, పిల్లల మాతృభాషను దారాళాంగా (విరివగా)ఉపయోగించడం ద్వారా లేదా ఆంగ్లంలోకి అనుసంధానించడం ద్వారా సరైన స్థానాన్ని ఇవ్వవచ్చు. ప్రభు (1987), దీనికి ఒక ఉదాహరణ ఇస్తారు- ఈ "బెంగళూరు (బెంగళూరు) ప్రాజెక్ట్‌లో మాతృభాష వాడకంపై పరిమితులు అవసరాల ద్రుష్ట్యా నిర్ణయించబడింది. అక్కడ విషయ సామగ్రి ఆంగ్లములో ఉంది, సమాధానాలు కూడా ఆంగ్లములోనే ఉన్నాయి. కానీ అవసరమైనప్పుడు, మాతృభాషే ఆంగ్ల భాషను అర్థమయ్యేలా చేసింది. ఆంగ్లము లో అనేక రకాల పాఠ్య సామగ్రి అందుబాటులో

ఉంటే, దానిని అర్థం చేసుకోవడానికి నిజమైన ప్రయత్నం ఉంటే, అప్పు డు మాతృభాష మధ్య లో వచ్చె ది కాదు, ఇంకా సహాయకరంగా ఉండెది." క్రెషన్ (1985:94) ఏమంటారంటె, "ఏకకాలలో చేసే అనువాదం అంత ప్రభావవంతం కాదు",తరగతి గదిలో రెండు భాషలను ఉపయోగిస్తున్నా ప్పు డు, మొదటి భాషను ఉపయోగించి లక్ష్య భాష యొక్క భావాన్ని అర్థమయ్యే లా చెయ్యా లి.

ఆంగ్ల భాషను బోధించడానికి పాఠ్య సామగ్రిని సిద్ధం చేయడానికి, మాతృభాషలోని అవ సరమైన ప్రయోగాలను వాడటానికి ఉపాధ్యాయుల భాగస్వామ్యాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉంది. భాషా బోధన ఏ స్థాయి లో ఉండాలి అనే అంశంపై ఉపాధ్యాయుల ఆలోచనలను తెలుసుకోవలసిన అవసరం ఉంది.

## కొన్ని పరిస్థితులు

- ప్రాథమిక పాఠశాలల్లో భాషల మధ్య, 'భాషలు'కీ 'విషయాల'కీ మధ్య అడ్డంకులను తొలగించడానికి ప్రయత్నాలు జరగాలి. దిగువ ప్రాథమిక స్థాయిలో లేదా కనీసం 1 నుండి 3 తరగతుల వరకు పిల్లలకి తన చుట్టూ ఉన్న ప్రపంచం గురించి తెలుసుకునేలా చేసే కార్యకలాపాలను ఆంగ్లంతో పాటు మాతృభాషలో కూడా అందించవచ్చు (దాస్ 2005). అటువంటి బహుభాషా కార్యకలాపాల అభివృద్ధికి ఉపాధ్యాయుల సహకారంతో స్పష్టమైన పద్ధతి కోసం పాఠ్య సామగ్రిని, మార్గదర్శకాలను తయారు చేయడం అవసరం. ఇందులో ఒకటి కంటే ఎక్కువ భాషల నుండి ఉదాహరణలను ఉండేలా చూసుకోవాలి. ఇది కోడ్ ను మార్చడానికి సౌలభ్యాన్ని కూడా కలిగి ఉండాలి.
- • ఒకటి కంటే ఎక్కువ భాషలలో సమాంతరం గా ఒక పాఠాన్ని చెప్పడం- మరల అదే మాట అవుతుంది. ఉదాహరణకు, ఎన్.బి.టీ ఇంగ్లీష్ మరియు భారతీయ భాషలలో కథలను ప్రచురించింది (అమృతవల్లి మరియు రామేశ్వరరావు, 2001 చూడండి). ప్రామిస్ ఫౌండేషన్ వారు, నాలుగు భారతీయ భాషలలోనూ, ఆంగ్లంలోనూ ఒక పెద్ద పుస్తకాన్ని రూపొందించారు. సీ.ఐ.ఈ.ఎఫ్.ఎల్. యొక్క పూర్తి భాషా విధానంలో ద్విభాషా పుస్తకాలు తయారు చేయబడ్డాయి. ఇటువంటి సమాంతర గ్రంథాలు తప్పనిసరిగా ఒకదానికొకటి ఖచ్చితమైన అనువాదాలు కాకపోవచ్చు, కానీ అవి ఒకే విధమైన అర్థాలను కలిగి ఉండవచ్చు, ఒకే భావార్థాన్ని కలిగి ఉండవచ్చు. అంటె ఒకే రకమైన ప్రాసలు, ధ్వని విన్యాసాలు మొదలైన వాటిని కలిగి ఉందడ వచ్చును. అందువలన భాష యొక్క ధ్వని,

నిర్మాణం గురించి పిల్లలకు తెలుస్తుంది. చదవడం అనేది ఒక ప్రసార నైపుణ్యం. ఒక భాషలో చదవ గలిగిన శక్తి, నైపుణ్యాలు మరొక భాష నేర్చుకోవడంలో సహాయపడతాయి (వెస్ట్, 1941). ఇది సారూప్య లిపిలుఉన్న భాషలలో మాత్రమే కాకుండా వివిధ లిపిలు ఉన్న భాషలలో కూడా పని చేస్తుంది. (బెంగాలీ, ఆంగ్ల భాషలలో వెస్ట్ పనిచేశారు: ఈ రెండు లిపుల స్థానాలు, పఠనం లోని ప్రసారత గురించి ఇప్పుడు బాగానే తెలుసు).

- పై సూచనలు సమాంతరము గ లేదాకలిసిపనిచేసేభాషలకోసం ఇవ్వబడ్డాయి. ఇవే సూచనలు ద్విభాషా అభ్యాసకులకు లేదా అధ్యాపకులకు, మిశ్రమ కోడ్ యొక్క ద్విభాషా పాఠాలపై కూడా వర్తిస్తాయి. (డోవెరా 2005, ఫెలిక్స్ 1998 చూడండి) వారి బోధనా అవకాశాలను అన్వేషించడానికి పరిశోధించవచ్చు.

*— ఆంగ్ల శిక్షణ – ఆధార పత్రము పేజీ 13-14*

*యునెస్కో యొక్క శిక్షణిక ఆధార పత్రం (అకడమిక్ ఫౌండేషన్ లెటర్) (2003) ప్రకారం , ప్రాథమిక విద్యకు మాతృభాష చాలా అవసరం; వీలైనంత వరకు దానిని కొనసాగించాలి. కొన్ని అధ్యయనాలు (ఉదా: సెహగల్ 1983) ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్న అదే స్థాయి విద్యార్థుల కంటే మాతృభాష ద్వారా విద్యను పొందే పిల్లలు భాషాపరమైన లేదా పాండిత్య స్థాయిలో తక్కువ కాదని తేల్చాయి. 15-17 సంవత్సరాల మధ్య వయస్సు గల 78 మంది పిల్లలపై జరిపిన పరిశోధన తర్వాత, గుప్తా (1995) మాట్లాడుతూ, ప్రారంభ దశలో రెండు సంవత్సరాలు మాతృభాషను మాధ్యమంగా ఉపయోగించడం వల్ల పిల్లలలో మాతృభాష లోనూ, ద్వితీయ భాషలోను కూడా మెరుగైన నైపుణ్యం ఏర్పడుతుంది.*

*—భారతీయ బాషా సిక్షణ, రాష్ట్రీయ ఫోకస్ సమూహం యొక్క ఆధార పత్రం, 1-3 పుట-15*

## బహుభాషా తరగతి గది

ఏ భాషనైనా ఎలా బోధిస్తారు? దీని కోసం మనం ముందుగా ఎలా రాయాలి అనే విషయాన్ని తెలుసుకోవాలి, అర్థం చేసుకోవాలి. ఇక్క డ బుద్ధికి,,చేతికి కలయిక లేక సమన్వ యం అవసరం. 5-6 సంవత్స రాలు వరకు పిల్లాలకు ఈ సమన్వ యం అంతగా ఉండదు. అందుకే ఆ వయస్సు పిల్లలు రాయడానికి కష్టపడతారు. కానీ పిల్లల మనసులో ముద్రిత పాఠాన్ని గురించిన అవగాహనను కల్పించడానికి చదవడంతో పాటు రాయడం ప్రారంభించాలని

పరిశోధన చెపుతోంది . ఈ రాయడం గీతల్లో కావచ్చు .కానీ దీన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. వినడం, మాట్లాడటం చాలా ముఖ్యం. గణితం బోధించే విషయం చెప్పా లంటె పిల్లలకు గణితం ముందే తెలుసు. చాక్లెట్టులు పంచడం నేర్ప కుండానే వస్తుంది. అదే విధంగా ఘన, ద్రవ, ఆవిరి అనే మూడు నీటి రూపాలను కూడా మాతృభాష సహాయంతో – పిల్లల కి చక్క గా వివరించవచ్చు ; కానీ ఇదంతా పిల్లల మనసులో స్ప ష్టత ఏర్పడ్డ తరువాత.

అయితే పిల్లల మనసులో ఒకసారి స్పష్టత వచ్చాక/(కాన్సెప్ట్స్ క్లియర్), తర్వాత మాతృభాష ద్వారా కూడా పారిభాషిక శబ్దాలు మార్పిడి చేసుకోవచ్చు. రెండో, మూడో భాషలు నేర్పినా, కలిపినా మాతృభాష వినియోగాన్ని మాత్రం కొనసాగించాలి. వారు తమ మాతృభాష ద్వారా మరిన్ని భాషలను అర్థం చేసుకోవడం ప్రారంభిస్తారు. మనం చేయాల్సిందల్లా విద్యా నదిపై మంచి బలమైన వంతెన నిర్మించడమే.

ఒక గమనించ దగిన విషయమేమిటంటే, మనకు ఇంతవరకూ తెలియని వాటినే మనం వింటాం, అర్థం చేసుకుంటాం. మిగతావన్నీ మామూలు విషయాలుగా అనిపించి మనం వాటిని వదిలేస్తాం. జీవితావసరాల కోసం కూలి పనులు చేసుకునే వారు, బీహార్ నుంచి అస్సాం, పంజాబ్ తదితర ప్రాంతాలకు వలస వెళ్లి అక్కడి భాషలు సునాయాసంగా నేర్చుకుంటున్నారు.

## బహుభాషాత్వం యొక్క సవాళ్లు

- అన్నింటిలో మొదటి విషయం ఏమిటంటే, ఒక భాషను భాషగా బోధించడం వేరు, బోధనా మాధ్యమంగా ఉపయోగించడం వేరు. భాషా బోధన కేవలం భాషా బఓధకుల పని మాత్రమే కాదు. భాష లోని ప్రాధమిక తత్వం తెలియకుండా ఇతర విషయాలు బోధించడం కూడా సాధ్యం కాదు. సైన్స్‌లో క్రియలు, నామవాచకాలు, సర్వనామాలు కూడా ఉంటాయి. హిందీ కానీ ఇతర భాష కానీ, భాషా నిర్మాణం, సైన్స్ యొక్క విషయాలూ రెండూ, ఒకదానితో ఒకటి కలిసి వెళ్ళాలి.
- బహుభాషాత్వం రెండవ సమస్య లిపి/ స్క్రిప్ట్. ఉదాహరణకు, జామీ (అస్సాం, నాగాలాండ్‌లలో) రోమన్ లిపిని ఎంచుకున్నారు. ఈ ప్రక్రియలో

*నేటి తరగతులలో, కొన్నిసార్లు ఆంగ్లంలో అధ్యయనం చూస్తుంటే అ ప్ప డ ప్ప డు అనిపిస్తుంది- పూర్వం ప్రజలు వజ్రాలు మరియు రత్నాలను దోచుకునేవారు, కానీ ఈ రోజుల్లో, భాష ద్వారా హృదయాలను, బుద్ధిని దోచుకుంటున్నారు.*

*- ఒక అభ్యర్థీ*

వారు పిల్లలకు 'A' నుండి 'Z' వరకు బోధిస్తారు, అయితే జామీలో ఈ అక్షరాలన్నీ ఉపయోగించబడవు.

- మూడవ సమస్య ఏమిటంటే, పాఠశాలల్లో చదవడం, రాయడంపై చాలా ప్రాముఖ్యత ఉంది – మాట్లాడటానికీ ,వినడానికీ లేదు.
- బోధన-అభ్యాస సామగ్రిని ఉపయోగించడం కూడా ఒక సమస్య. ఇది అందం గానూ ఉండదు, సంస్కృతికి అనుగుణంగానూ ఉండదు. ఒరిస్సా గిరిజనులలో పుట్టినరోజు నాడు బహుమతులు ఇవ్వడం అనే ఆచారం లేదు, కానీ పఠ సామగ్రి లో అలాంటి ఉదాహరణలు చేర్చబడ్డాయి.
- భాషా ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించినది మరో సమస్య. భాషా ఉపాధ్యాయులను నియామకమే జరగట్లేదు. ఎవరికైన సరే, ఏ సబ్జెక్టు ఉపాధ్యాయుడికి అయినా సరే, ఈ పని అప్పజెప్పేస్తారు, ఏముంది, భాష నేర్పడమే కదా!
- ఏ స్థాయిలోనూ భాషల సముదాయాన్ని కలిపే చొరవ తీసుకోవడం లేదు. ప్రాథమిక స్థాయిలో, మాతృభాష తప్పనిసరి. తర్వాత మరిన్ని భాషలనూ జోడించవచ్చు. అడ్డంకులు తపాకుండ ఉంటాయి, కానీ వాటికి పరిష్కారాలు కనుగొనవచ్చు.
- క్లాసులో పాఠాలు చెప్పేటప్పుడు ఒక భాషని ఇంకో భాషతో కలుపుతాం, ఒకే భాషతో తరగతిలో మాట్లాడలేం. కానీ బాధాకరమైన విషయం ఏమిటంటే పొలాలు, గడ్డివాములు, ఉత్తరాలు తదితరాలు ఏ విధంగా అంతరించిపోతున్నాయో, అదే విధంగా అనేక పదాలు కూడా అంతరించిపోతున్నాయి. స్త్రా, మెహ్, గౌన్, దాల్, ఇష్, ఉలైబ్, భుజబ్ మొదలైన హిందీ పదాలు ఇప్పుడు వాడుకలో లేవు.

బహుభాషాత్వం వల్లనే మనకు ఎక్కువ భాషలు తెలుసుకుంతటున్నామనే

*బెర్లిట్జ్ భాషా పాఠశాల... అభ్యాసకులకు పాఠయ సామగ్రికి మంచి ఉదాహరణ. ఈ పాఠశాలలు మనం మరొక భాషను గ్రహించాలని చట్టాలు చేయడం ద్వారా మనల్ని బలవంతం చేయవు. వేరే భాష నేర్చుకుంటే మనకు మంచి ఉద్యోగం వస్తుందని లేదా మనం విజయం సాధించి, అభివృద్ధి చెందుతామని కూడా వారు చెప్పరు, లేదా మనం దానిని గ్రహించకపోతే మనం విజయవంతం కాలేము, వెనకబడిపోతాము అని కూడా వారు అనరు. వారు అలాంటి వాగ్దానాలు లేదా బెదిరింపులు చేయరు. వేరే భాష మాట్లాడగలిగితే జీవితాన్ని ఆస్వాదించవచ్చు అని చెప్పేస్తారు.*

*—శిక్షా కీ బజాయ, జాన్ హోల్ట్*

విషయాన్ని కూడా సాహిత్య కారులు గమనించాలి. కబీర్ బహుభాషా కవి, సాధువు. ప్రజలకు వివరించేందుకు నాటి జన వాడుకలో ఉన్న జానపద భాషను వాడారు. హబీబ్ తన్వీర్ యొక్క 'ఆగ్రా బజార్', భిఖారీ ఠాకూర్ గారు వ్రాసిన బహు చర్చితమైన నాటకం 'బిడేసియా' బహుభాషాత్వా నికి విశిష్ట ఉదాహరణలు.

మన దేశం బహుభాష దేశం. కాబట్టి అనేక భాషలను తెలుసుకోవడం మనల్ని ఒకరి తో ఒకరు కలవడమే కాక, భాషలు కూడా ఒకదానితో ఒకటి కలుస్తాయి. భాష అనేది ఆలోచనలకి వాహకం. మరియు ద్విభాషీ అవ్వడం మానవ సహజం. మనం అనేక భాషలను, మన స్వంత భాషలో మాట్లాడె ఒక సమాజాన్ని సృష్టించాలి. ప్రతీ ఒక్కరూ ఈ విషయం చివరకు తన గురించే అని అనుకోవాలి.

జార్జ్ స్టైనర్ తన 'ది మోడరన్ వెర్స్ ఇన్ ట్రాంస్లేషన్ ' పుస్తకాన్ని తన తల్లికి అంకితం చేస్తూ, 'మై మదర్ హు స్పీక్స్ సెవరల్ లాంగ్వేజెస్ బట్ ఇన్ హర్ ఓన్ టంగ్ '(తన స్వంత భాషలో అనేక భాషలు మాట్లాడే నా తల్లికి) అని రాశారు.

## బోవా తో. పాటు భాష కూడ పోయింది, ప్రమాదం ఇంకా ముందుంది.



అండమాన్‌లోని 85 ఏళ్ల వృద్ధురాలు బోవా సీనియర్ మరణించడంతో, ప్రాచీన భాషను ముందుకు తీసుకెళ్లిన లంకె (లింక్) శాశ్వ తంగా విడిపోయింది. ప్రపంచంలోని పురాతన భాషలలో ఒకటి అయిన 'బొ' ను మాట్లాడిన చివరి వ్య క్తి ఆమె కావడం వల్ల భాషాశాస్త్ర రంగంలో ఇది కోలుకోలేని నష్టంగా అభివర్ణిస్తున్నా రు. అండమాన్ని పురాతన భాషల దక్షిణాఫ్రికాగా పరిగణించబడటం గమనార్హం. అనేక అండమానీస్ భాషలు 70 వేల సంవత్స రాల నాటివని నమ్ము తారు. తల్లిదండ్రులు మరణించిన తర్వా త గత 30-40 సంవత్సరాలుగా ఆ భాష మాట్లాడే ఆఖరి వ్యక్తి బోవా నే అని ప్రముఖ భాషా శాస్త్రవేత్త ప్రొ: అన్వి త అబ్బి చెప్పింది. బోవా తరచుగా తనను తాను ఒంటరిగా భావించేది. ఆమె ఇతర వ్య క్తులతో మాట్లాడడానికి చేయడానికి అండమానీస్ హిందీ నేర్చు కోవాల్సి వచ్చింది.

రాతియుగం నాటి నుండీ అండమానీస్ భాషలు ఉన్నాయని భావించబడుతున్నాయి కాబట్టి, బోవా సీనియర్ మరణంతో, ఒక భాష పూర్తిగా మరుగున పడిపోయిందని చెప్పవచ్చు. అండమాన్ తెగలను గ్రేట్ అండమానీస్, జారవా , ఓంగి, సంటీనలీ అనే నాలుగు సమూహాలుగా విభజించారు. బోవా సీనియర్ గ్రేట్ అండమానీస్ సమూహానికి చెందిన వ్యక్తి. ఇప్పుడు ఈ తెగలో కేవలం 50 మంది మాత్రమే మిగిలి ఉన్నారు, వీరిలో ఎక్కువ మంది పిల్లలు ఉన్నారు

*— బీబీసీ వార్తల ఆధారంగా*

# 4

# పాఠ్యవిషయాల కేంద్రం గా భాష



- **చరిత్ర పుటలనుండి**
- **అన్ని సబ్జెక్టుల అధ్యా పకులు, భాష గురువులే గురువు**
- **ఆలోచనలో స్వే చ్ఛ - వాస్తవికత యొక్క ప్రశ్న**
- **భాషలు మరియు ఇతర సబ్జెక్టులు**
- **సాంకేతిక పరిభాష- పిల్లల అవగాహన**
- **ఉన్న త విద్య - ఇతర సబ్జెక్టులు**

భాష అనేది జీవితాన్ని అర్థం చేసుకోవడానికి, దానితో కనెక్ట్ అవ్వ డానికి మరియు చేతనా జగత్తును చూపించడానికి , అనుభవించడానికి ఉపయోగించే సాధనం.

భాష అనేది కేవలం సంభషణా సాధనం మాత్రమే కాదు, దాని సహాయంతో మనం చాలా సమాచారాన్ని పొందే మాధ్యమం కూడా. ఇది ఒక రకంగా, మన చుట్టూ ఉన్న వాస్తవాలనీ, సంఘటనలనీ మన మస్తిష్కం లో నిర్వహించే వ్యవస్థ అని చెప్పచ్చు. భాష అనేక విధాలుగా మన గుర్తింపు యొక్క చిహ్నం. చివరికి అది సమాజంతో, ప్రభుత్వం తో మన సమర్థతో కలిసి ఉంటుంది. మనం ఇతరులతో మాట్లాడటానికి మాత్రమే కాకుండా, మనలో మనం మాట్లాడు కోటానికి కూడా భాషను ఉపయోగిస్తాము అని కూడా మనం గుర్తుంచుకోవాలి. ఇది నిజానికి భాష యొక్క ముఖ్యమైన విధి. ముందుగా మనతో మనం మాట్లాడుకోవడం నేర్చుకునే వరకు మన ఆలోచనలను ఎలా వ్యక్తీకరించగలం?

చరిత్ర, భౌతిక శాస్త్రం లేదా గణితం వంటి విభిన్న విషయాలను గురించి మాట్లాడటానికి లేదా అర్థం చేసుకోవడానికి కూడా మనకు భాష అవసరం. మనం ప్రకృతిని చూసినా, సమాజాన్ని చూసినా, మన భాష యొక్క మాధ్యమం ద్వారానే వాటిని చాలా వరకు చూస్తాము.

ఇంగ్లిష్ మాధ్యమం గా ఉన్న పాఠశాలల్లో చేరుతున్న పేద వర్గాల పిల్లలందరిదీ దాదాపు ఒకటే సమస్య. వారు ఆ భాష వేగాన్ని అందుకోలేరు. దానితో క్రమంగా నిస్పృహ అంచుల వైపుకు వెళతారు. ఈ పాఠశాలల్లో ప్రవేశానికి ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక రకాల

ప్రణాళికలు ఉన్నాయి. కానీ ఈ భాషల మధ్య ఉన్న భేదం పిల్లలను ఎందుకూ పనికి రాకుండా చేస్తున్నదని ఎందుకు అర్థం చేసుకోలేరో తెలియదు.

*ఓ చిన్నారి తల్లిదండ్రులు తమ బిడ్డను ఆంగ్ల మాధ్యమం ఉన్న పాఠశాలలో చదివించాలని కోరారు. పిల్లవాడికి తన ఇంటి చుట్టూ ఆంగ్ల భాష వాతావరణం లేదు. పిల్లవాడు మెల్లగా వెనక బడి పోయాడు. ఏడో-ఎనిమిదో తరగతికి వచ్చేసరికి చాలా సబ్జెక్టుల్లో ఫెయిల్ అవ్వడం మొదలెట్టాడు, దానివల్ల అతనిలోని ఆత్మగౌరవం, సృజనాత్మకత క్రమంగా శూన్యం అయ్యాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఆ పిల్లవాడిని హిందీ మీడియం(మాధ్యమము)పాఠశాలలో చేర్చవలసి వచ్చింది, ఎందుకంటే ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు తొమ్మిది, పదో తరగతులకు పంపించడానికి నిరాకరించాయి. మొదట ఆ చిన్నారికి కొత్త వాతావరణాన్నిని అర్థం చేసుకునేందుకు 3-4 నెలల సమయం పట్టింది, కానీ ఆ తర్వాత ఇంక వెనుదిరిగి చూడలేదు. ఎందుకంటే ఇప్పుడు అతను అన్ని సబ్జెక్టులను 'తన భాషలో' అర్థం చేసుకుంటున్నాడు. తన అవగాహనను తన పరిసరాలతో, తన పర్యావరణంతో అనుసంధానం చేసుకున్నాడు.త్వరలోనే తొమ్మిదో తరగతి వార్షిక పరీక్షలో ప్రథమ శేణి లో వచ్చాడు.*

*— ఒక అభ్యర్థి*

## చరిత్ర పుటల నుండి

మధ్య యుగ కాలంలోనూ, ఆ తర్వాత కాలంలోనూ అభివృద్ధి చెందిన హస్తకళలు ఆయా భాషల ద్వారానే అభివృద్ధి చెందాయి. చేతిపనుల కోసం ప్రత్యేక కేంద్రాలుండేవి. అక్కడ వారు తమ తమ భాషలలో జ్ఞానాన్ని, ప్రావీణ్యాన్ని అందించే వారు. అలా తరతరాలకు అందించారు. ఇప్పుడు అది కూడా ముగిసింది, ఎందుకంటే పెట్టుబడిదారీ తనం ప్రబలి ఆ చేతివృత్తులన్నింటినీ నాశనం చేసింది. ఆ చేతిపనులతోపాటు సంబంధిత జాతీయాలు(ఇడియమ్స్) కూడా

*క్రీస్తు పూర్వం 500 సంవత్సరాల క్రితం వారణాసిలో ఒక సంఘటన జరిగింది. బుద్ధ భగవానుడు జానపద భాషలో మొదటి ఉపన్యాసం ఇచ్చాడు మరియు ఆ ఉపన్యాసం భాషల ఎల్లలు(సరిహద్దులను) దాటి, అవగాహన ద్వారా భారతదేశం మొత్తం మరియు ఆసియా అంతటా ఒక జ్యోతిని వెలిగించింది. మధ్యయుగ కాలంలో కబీర్ వారణాసిలో 'సంస్కృత హై కుప్జల్, భాషా బహత్ నీర్' అని చెప్పినప్పుడు ఆ సమయంలో కూడా . భారతదేశంలోని చాలా భాషలు ఉండేవి ,అప్పుడే భక్తి ఉద్యమం అన్ని భాషలలోకి చేరుకుంది. భక్తి ఉద్యమం దేశం మొత్తాన్ని ఏకతాటిపైకి నిలబెట్టి సామరస్యం నెలకొల్పింది.*

*— ఒక అభ్యర్థి*

లుప్తమయ్యా యి (నాశనం చేయబడ్డాయి) . ఆ భాషలు కూడా అంతరించి పోయి, అవగాహన సాధనంగా ఉన్న ఆ చేతివృత్తులు కూడా అంతరించిపోయాయి. అదేవిధంగా, గిరిజన భాషలని పిలవబడేవి, గిరిజన సమూహం యొక్క అపారమైన విజ్ఞాన భాండాగారం సమాప్తమయిపోయింది. ఇంకా నాశనం చేయబడుతోంది. ఇప్పు డున్న గిరిజన ప్రాంతాల్లో బోధనా మాధ్య మం ఆంగ్లము లేదా హిందీ. ముఖ్యంగా, ఆంగ్లంపై మొగ్గు(మక్కు వ) ఎక్కు వగా ఉంది మరియు వారి స్వంత భాషలలోవిద్య పై చాలా తక్కు వ ఆసక్తి ఉంది. ఇది దేశీయ జానపద కళలు మరియు చేతిపనులు నష్టపోయే (క్షీణించే) ప్రమాదాలను కూడా పెంచింది. హస్తకళలు, శిల్ప కళలు మరియు సంగీతాన్ని కాపాడుకోవాలంటే మన భాషపై బలమైన పట్టు సాధించడం ఒక్క టే మార్గం..

## భాషల ఉపాధ్యాయులే అన్ని సబ్జెక్టుల (విషయా ల) అధ్యాపకుడు

మనస్సులో ఒక సమస్య పరిష్కారం చేసే ప్రక్రియ ఎలా సాగుతుంది, భావనలు ఎలా మారతాయి, భాష దీనికి ఎలా సహకరిస్తుంది, అనే విషయం అర్థం చేసుకుంటే, అవగాహనా మాధ్యమాన్ని నిర్ణయించడం సులభతరం అవుతుంది.

భావనల ద్వారా ధారణ శక్తి అభివృద్ధి చెందదు. సాహిత్య ప్రత్యక్షంగా కనిపించదు, కానీ భావనల ( ధారణ) అభివృద్ధి కొనసాగుతూ ఉంటుంది. సామాజిక అధ్యయనాల యొక్క అనేక అంశాలు మ్యాప్ (నమూనా/ పటల) ల సహాయంతో రూపొందించబడతాయి, నలుగురికీ తెలుస్తాయి. మ్యాప్‌లను గణితశాస్త్రం సహాయంతో అర్థం చేసుకోవచ్చు.

> *ప్రాథమిక విద్య యొక్క మొత్తం పాఠ్యాంశాలలో భాష యొక్క దృక్పథం ప్రత్యేక ప్రాముఖ్యతను సంతరించుకుంది. విభిన్న అర్థవంతమైన సందర్భాల ద్వారా భాష సరిగ్గా నేర్చుకుంటారు; కాబట్టి ఏ విషయం బోధిస్తున్నా, ఒక విధంగా భాష బోధిస్తున్నట్లే. ధన ఒక ప్రతిపాదిక అర్థంలో భాషా బోధన. ఈ దృక్పథం మాధ్యమిక విద్య యొక్క ఆలోచనల సందర్భంలో భాష యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. ప్రారంభ స్థాయిలో సందర్భోచిత అర్థాలు భాష వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నప్పటికీ, తరువాతి స్థాయిలలో భాష ద్వారా మాత్రమే అర్థాన్ని కనుగొనవచ్చు. భాష విద్యకు కేంద్రంగా ఉంటుంది కాబట్టి ప్రతి ఉపాధ్యాయుడు మొదట భాషని, ఆ తరువాత విషయాన్ని బోధిస్తారు.*
>
> *— ఒక అభ్యర్థి*

పటాలను అర్థం చేసుకోవడానికి కావలసిన ప్రత్యేక అవగాహనను గణితం అందిస్తుంది. పటాలు చరిత్రను పరిశీలించడానికి కూడా సహాయపడతాయి. గణితం యొక్క మూల భావనలు స్థూలమైనవి, శాశ్వతమైనవి , కాబట్టి దానిలోని చమత్కారాలు అర్థమవుతాయి. కానీ సామాజిక అధ్యయనం లో విషయాలు మారుతూ ఉంటాయి. అందువలన ఆ విషయాలు కేవలం భాష ద్వారానే అర్థం చేసుకో గలము.

## స్వాతంత్ర్యం మరియు వాస్తవికత గురించిన ప్రశ్న

గాంధీజీ, నయీ తాలిం ప్రాథమిక విద్య కోసం ప్లాన్ చేస్తున్న ప్పు డు, తన స్నే హితుడి పాఠశాలలో పిల్లలను అడిగాడు “ఒక వ్య క్తి నాలుగు అణాలకు(25పైసలు) ఆపిల్ కొని ఒక రూపాయికి అమ్ము తాడు. కాబట్టి అతనికి ఏమి వస్తుంది?” ‘తనకు జైలు శిక్ష తప్ప దు’ అని సమాధానంగా పిల్లవాడు చెప్ప కపోతే, గణితానికి అనుగుణంగా భాషను చూసే స్వే చ్ఛా భారతదేశపు బిడ్డ అని పిలవడానికి ఖచ్చి తంగా అర్హత లేదని గాంధీజీ నమ్ము తారు. మన బిడ్డకు మనం అలాంటి స్వే చ్ఛ ఇవ్వా లి భాషలో మీ అభిప్రాయాలను తెలియజేయండి. ఇది దాని స్వంత భాషలో విద్య ద్వా రామాత్రమే సాధ్యం.

సైన్స్ (విజ్ఞాన శాస్త్ర) విద్యార్థికి మరింత బాధ్యత ఉంటుంది. వారికి ఒకేసారి రెండు భాషల పరిజ్ఞానం ఉండాలి. ఒకటి అర్థం చేసుకునే భాష మరియు మరొకటి సైన్స్. సైన్స్ చిత్రాలలో మాట్లాడదు. అతను ఫ్లాట్ స్టేట్‌మెంట్ కోసం అడుగుతాడు. అంటూ నిర్మోహమాటంగా వ్యాఖ్యానించారు. సైన్స్ విద్యార్థి కూడా ‘నాన్ కన్ఫార్మిస్ట్’ (అసమ్మతి వాదిగా)ఉండాలి. ‘పెద్దలు చెప్పినంత మాత్రాన వాటిని నమ్మవద్దు, పరీక్షించండి, పరీక్షించండి, ఆపై నమ్మండి’ అని బుద్ధుడు చెప్పాడు. చదువులో సొంత భాషా స్వేచ్ఛ లేకుండా ఇదంతా సాధ్యం కాదు. ఈ స్వేచ్ఛను గురువుకు ఇవ్వాలి. గణిత శాస్త్రమైనా, విజ్ఞాన శాస్త్రమైనా ప్రతి ఉపాధ్యాయుడు భాషా బోధకుడే. భాష నేర్పడం అనేది భాషా ఉపాధ్యాయుడిదే కాదు పతి ఒక్కరి బాధ్యత. గణితం, సాంఘిక శాస్త్రం మరియు ఆర్థిక శాస్త్రం వంటి అంశాలలో ప్రాథమిక ఆలోచన కూడా ఒకరి స్వంత భాషలో విద్య ద్వారా సాధ్యమవుతుంది.

## భాష -ఇతర విషయాలు

భాష అనేది మనందరి మనసులో ఉంది. భావనలు నుండి భాష ఏర్ప డుతుంది. మన అనుభవాల ఆధారంగా, మన మంసులోకి వచ్చి న చిత్రాన్ని సజీవంగా ఉంచడం ద్వా రా జ్ఞానాన్ని ముందుకు తీసుకువెళతాము. గణితం, సైన్స్ ఇలా అన్ని (అవగాహనలు)

కాన్సెప్ట్‌లు వివిధ విషయాల స్వ భావాన్ని ఆ రూపంలో మన ముందు ఉంచుతాయి. ఉదాహరణకి 'భూమి గుండ్రంగా ఉంది' అనగానే గుండ్రం గా ఉన్న ఒక చిత్రం మన మంసులో వెంటనే వస్తుంది. అలాగే 'రెండు రొత్తెలు, ముగ్గురు సోదరులు' అన్న మాతట వినగానే, మనం రొట్టె లను రెందు అంకె తోనూ , సోదరులను మూడు అంకె తో నూ గుర్తిస్తాం. నాలుగు సంవత్స రాల పిల్లవాడు కూడా ఇవన్నీ చేయగలడు. 'కుర్చీ' అనే మాట కి నిర్వ చనం అందరికీ వేరు వేరు గా ఉంటుంది. ఒక భావన ఇతర భావనలతో ఎలా ముడిపడి ఉందో పిల్లలకు తెలుసు. పాఠశాలలో ఇచ్చి న నిర్వ చనాలు, అవి ఇవ్వ బడిన విధానం, వారిలో సందేహాలను రేకెత్తించవచ్చు . పిల్లవాడు తన వ్య క్తి త్వా న్ని నిలబెట్టుకున్న ఒక స్వంత భాష ఉంటుంది; ఒక సామాజిక భాష ఉంటుంది; అలాగే, విషాయాలను అర్ధం చేసుకునే భాష ఉంటుంది. ఇది చాలా ముఖ్య మైనది, ఎందుకంటె ఈ భాషాలో అతను సమాచారాన్ని అంది పుచ్చు కోవాలి. పిల్లలకు తెలిసిన భాషలో విషయాలు చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం సులభం. దాన్ని ఎలా అమలు చేయాలో మనం నిర్ణయించుకోవాలి. రాయడం, చదవడం నేర్చు కుంటున్న మొదటి సంవత్స రాలలోనే తనకి తెలిసి ఉన్న శబ్దాలు దొరికితే, అవగాహనను పెంపొందించడము, లేదా మెరుగుపరచడము సులభము అవుతుంది, మనసులో ఒక చిత్రం తయారవడం సాధ్య మవుతుంది.

పాఠశాలల్లో గణితంలో 'సిలిండ్రికల్ ' అనే పదాన్ని 'స్థూపాకార' బోధిస్తారు. ఈ పదం పిల్లల మనసులో బంతి, వృత్తం, గుండ్రని, సున్న గోళాకారం మొదలైన వటి చిత్రాలన్నీ మెదులుతాయి.

## సాంకేతిక పరిభాష - పిల్లల అవగాహన

ఇక్క డ మనం పిల్లలకు మునుపే తెలిసిఉన్న విషయాలకి, కొత్త జ్ఞానం, కొత్త పదజాలం జోడించాలనుకుంటున్నా ము. స్థూపాకారానికి బదులుగా 'చేతి గాజు ఆకారం ', 'బంతి అకారం' వంటి పదాలను ఎందుకు ఉపయోగించకూడదు? అయస్కాంతాల కోసం ఆకర్షణ-వికర్షణ అనే పదాలని ఉపయోగిస్తారు. ఈ పదాలు సాధారణంగా ఉపయోగించబడకపోతే, తెలియని పదాల బరువుని పిల్లల మీద ఎందుకు మోపాలి? అందుకే పిల్లల పరిస్థితి ఏమిటంటే, శక్తి, బలం,సత్తువ, సామర్ధ్యం ఈ పదాలన్నింటినీ ఒకే విధంగా ఉపయోగిస్తారు; నిజానికి సాంకేతిక వినియోగంలో వాటి అర్థాలు మారుతాయి. పిల్లల మనసును మనం ఉపయోగించుకోగలమా? కొన్ని ఉదాహరణలు ఎన్.సీ.ఈ.ఆర్.టీ యొక్క పుస్తకాల నుండి -

## సీమ యొక్క వివిధ విశిష్టతలు

సీమా వివిధ రకాల చుక్క లతో ఒక రూపకల్ప న(డిజైన్) చేసింది .



- వివిధ సమూహాలను జాగ్రత్తగా చూసి, మొత్తం చుక్కల సంఖ్యను అంచనా వేయండి.
- 100 చుక్కలు పూర్తయ్యేలా మరికొన్ని సమూహాలను గీయండి. మీరు ఇంకా ఎన్ని చుక్కలు వేయాల్సి వచ్చింది?

*మూలము – గణిత కా జాదూ, పుస్తకము – 2,తరగతి –2, ఎన్. సీ. ఈ. ఆర్. టీ*

*పిల్లలు గణితాన్ని ఎంత సులభంగా నేర్చు కుంటున్నా రు! వారి చుట్టూ ఉన్న జీవితం దాన్ని జోడిస్తున్నా రు!*

## ఆకులు

*అన్ని ఆకులు ఒకే రంగు, ఆకారం, అంచులతో ఉన్నాయా?*
*దయారామ్ అన్నాడు – ఆకులలో ఇన్ని రకాలు ఉంటాయని కూడా నాకు తెలియదు. చూడండి, కొన్ని గుండంగా ఉన్నాయి, కొన్ని పొడవుగా మరియు కొన్ని త్రిభుజాకారంగా ఉన్నాయి!*
*అమ్మ అంది- వీటన్నింటికీ రంగులు ఎంత భిన్నంగా ఉన్నాయి – కొన్ని లేత ఆకుపచ్చగా ఉంటే కొన్ని ముదరాకిపచ్చ. కొన్ని పసుపు, ఎరుపు, ఊదా రంగులలో ఉన్నాయి. ఈ అకు అవ్వదానికి పచ్చగా ఉంది కానీ మధ్య లో తెల్లని మచ్చలు ఉన్నాయి.*
*షబ్నం అంది- చూడండి, ఆకుల అంచులు కూడా చాలా భిన్నంగా ఉన్నాయి. ఒక ఆకు యొక్క అంచు నేరుగా ఉంది, కొన్ని చిరిగినవిగా ఉన్నాయి. కొన్ని అంచులు రంపాల్లాగా ఉన్నాయి. ఇప్పుడు నేను 'మొక్కల దేవకన్య' అవుతాను అమ్మ, షబ్నం కలిసి అన్నారు*
*నిమ్మ, మామిడి, వేప, తులసి, పుదీనా, పచ్చి కొత్తిమీర వంటి కొన్ని ఆకులను సేకరించండి. ఈ ఆకులని నలిపి, వాసన చూడండి- అన్ని ఆకులూ ఒకే వాసన కలిగి ఉన్నాయా? మీరు ఈ ఆకులను కేవలం వాసన ద్వారా గుర్తించగలరా?*
*ఎంత అందంగా చిత్రాలు చేసారో చూడండి. అవును, ఇది ఎండిన ఆకుల నుండి మాత్రమే తయారు చేయబడింది. మీరు కూడా ఇప్పుడు మీ కాపిపుస్తకాలలోఆకుల నుండి వివిధ జంతువుల చిత్రాలను తయారు చేయవచ్చు.*

*మూలం పర్యావరణ అధ్యయనాలు తరగతి-3*

*ఎడారిలోని ప్రజలు తమ అనుభవాలను ఆచరణలో పెట్టడానికి ఒక శాస్త్రాన్ని రూపొందించారు. ఈ శాస్త్రం సమాజానికి లభించే నీటిని మూడు రకాలుగా విభజించింది. మొదటి రూపం పాలర్పానీ అంటే వర్షం నుండి నేరుగా వచ్చే నీరు. ఇది నేలపై ప్రవహిస్తుంది. నదులు, చెరువులు మొదలైన వాటిలో ఆగిపోతుంది. నీటి యొక్క మరొక రూపాన్ని పాతాళపానీ అంటారు. బావుల నుంచి తీసిన భూగర్భ జలాలు ఇవే. పాలర్పానీ, పాతాల్పాని మధ్య నీటి యొక్క మూడవ రూపం రెజాణీ నీరు. ఉపరితలం నుండి దిగింది, కానీ పాతళానికి చేరలేదు- ఈ నీటిని రేజాణీ అంటారు.*

*మూలం-వితాన్ భాగ్-1, 11 తరగతి, హిందీ, ఎన్ సి ఈ ఆర్ టీ*

ఈ రెండు ఉదాహరణలు, పర్యా వరణం గురించిన కొన్ని సహజ శబ్దాలను సూచిస్తాయి. రెండవ ఉదాహరణ లో, పాలర్పా నీ, పాతాళ్ పానీ, రెజాణీ పానీ వంటి జానపద శబ్దాలు, సహజమైన పద్ధతి లో వివరించారు. వీటికి ఏమీ సాంకేతిక శబ్దాలు వాడలేదు. ఈ శబ్దాలు పిల్లలకి సులభంగా గుర్తు ఉండిపోతాయి. వారు బట్టీ పట్టనక్క ర లేదు.

## కొన్ని ఇతర ఉదాహరణలు –



ఈరోజు సుగంధ చాలా సంతోషంగా ఉంది. తన స్కూల్లో పిల్లలంతా టీచర్లతో భోపాల్ తిరగడానికి వెళ్తున్నారు. మీనాక్షి మేడమ్, రాకేష్ సర్, మొత్తం ఎన్ని బస్సులు కావాలనే విషయం మాట్లాడుతున్నారు.

మీనాక్షి మేడమ్ : మనకి నాలుగు బస్సులు కావాలి.
రాకేష్ సార్ : ఐదు అవసరం అని నేను అనుకుంటున్నాను.
మీనాక్షి మేడమ్ : ఒక్కో బస్సులో 50 సీట్లు ఉంటాయి.
రాకేష్ సార్ : ముందుగా ఎంత మంది పిల్లలు వెళ్తున్నారో తెలుసుకోండి.

| తరగతి | పిల్లల సంఖ్య |
|---|---|
| I | 33 |
| II | 32 |
| III | 42 |
| IV | 50 |
| V | 53 |
| మొత్తం | 210 |




- కాబట్టి మొత్తం ఎంత మంది..................పిల్లలు వెళ్ళుతున్నారు.
- నాలుగు బస్సులు వస్తే ఎంత మంది పిల్లలు కూర్చోగలరు?......
- ఎవరైన పిల్లవాడు కూర్చోకుండా ఉంటాడా?




*గణిత్ జకా జాదూ, పుస్తకం-2, రెండవ తరగతి, ఎన్.సి.ఆర్.టి*

## త్వర త్వరగా- గబగబా

పిల్లలు తరగతిలో వృత్తాకార వృత్తంలో కూర్చున్నారు.
ఈ ఆట ఆడుతూ పాడుతూ ఉంటారు.

ఏది పొడుగా ఉంటుంది? ఏది గుండ్రంగా ఉంటుంది?
త్వరగా చెప్పు, త్వరగా చెప్పు

రీనా అంటుంది -




పిల్లలంతా పాడుతున్నారు
ఏది పొడుగ్గా ఉంది, గుండ్రంగా ఏదుంది
త్వరగా చెప్పు, త్వరగాచెప్పు




మోను చెప్పింది -

మరియు ఆ విధంగా ఆట కొనసాగుతుంది.

- మీరు మీ తరగతిలో కూడా ఇలా ఆడండి. ఒక పొడవైన వస్తువు, ఒక గుండ్రని వస్తువు పేర్లను మార్చి మార్చి చెప్పండి. ఆటలో ఒకసారి చెప్పిన పేరు మళ్లీ చెప్పకూడదు.

*మూలము – గణిత కా జాదూ, పుస్తకము – 2,తరగతి –2, ఎన్. సీ. ఈ. ఆర్. టీ*

## భీంబెట్కా వైపు

బస్సుల్లో డీజిల్ నింపిన తర్వాత మళ్లీ ప్రయాణం కొనసాగించారు. ఇప్పుడు పిల్లలు మొదట భీంబేట్కా వద్ద ఆగుతారని చెప్పారు.

అంజన్ : భీంబేట్కా అంటే ఏమిటి?

రైనా మేడమ్ : పదివేల సంవత్సరాల క్రితం చిత్రించబడిన చిత్రాలతో అనేక గుహలు ఉన్న ప్రదేశం

సుమంత్ : ! పదివేల ......సంవత్సరాల!!! వేయిసంవత్సరాల క్రితం గురించి గూడ ఆలోచింనలేను.

గోపీ : ఓ!.వేయి సంవత్సరాలంటె చాలా ఎక్కువ. నేనైతే వంద సంవత్సరాల క్రితం గురించి కూడ ఆలోచించాలేను.

గౌరి : నేను 100 ఏళ్లు ఆలోచించగలను. ఎందుకంటే మా నాన్నగారి నాయనమ్మ గారి 100 సంవత్సరాలు.

మంజీత్ : అంటే ఈ గుహలు దాదాపు వంద ముత్తమ్మ లంత పాతవి!! అందరూ పెద్దగా నవ్వారు! హా! హా!

గుహల్లో వేసిన చిత్రాలను చిన్నారులు చూడాలన్నారు. దాదాపు, 11 గంటలకు భీంబేట్కా చేరుకున్నారు.




*గణిత్ కా జాదూ, పుస్తకం 2, రెండవ తరగతి, ఎన్.సి.ఆర్.టి.*

శంకర్ : ఈ చిత్రంలో పెద్ద పెద్ద ఎద్దులు చాలా ఉన్నాయి. హే! నాకు ఒక విషయం తోచింది. ఈ చిత్రాలలో ఉన్న ఎద్దులను నేను లెక్క పెడతాను, నువ్వు జింకలను లెక్కపెట్టు.

బోనోమాల : ననేను మనుషులను లెక్క పెడతాను స్తాను. చూద్దాం ఎవరు ఎక్కువ ఉన్నారో – ఎద్దులు, జింకలు లేక మనుషులా !




- ఇక్కడ ఎద్దుల కంటే జింకలు ఎన్ని ఎక్కువ ఉన్నాయి?... అయితే ఎద్దులు, జింకలు రెండింటి కంటే మనుషులు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున బోనోమాల చాలా సంతోషంగా ఉంది. కానీ తన లెక్కించినవి 200 కంటే తక్కువ.
- ఆమె ఎంత మందిని లెక్కించింది ?

214, 154, 134. 177

మొత్తం 600 గుహలలో కుడ్య చిత్రాలు ఉన్నాయని గైడ్ చెప్పారు.

ఇప్పుడు భీంబేట్కా నుండి బయలుదేరే సమయం వచ్చింది.

*మూలము – గణిత కా జాదూ, పుస్తకము – 2,తరగతి –2, ఎన్. సీ. ఈ. ఆర్. టీ*

(పై ఉల్లేఖనాలన్నీ భాషా సౌలభ్యంతో అంశాలను అందించడానికి చేసిన మంచి ప్రయత్నా లు.)

## ఉన్నత విద్య- ఇతర విషయాలు

దీనికి సంబంధించిన రెండవ ప్రశ్న ఏమిటంటే, ఈ భాషలను ప్రాథమిక స్థాయిలో ఉపయోగించినట్లయితే, ఈ భాషలలో ప్రాథమిక విద్యను అందిస్తే, తరువాత ఏమి జరుగుతుంది. పదోతరగతి వరకు ఇలాగే చదివారనుకుంటే, తర్వాత ఏ భాషలో చదువుతారు? ఒక పిల్లవాడు పదో తరగతి వరకు సంతాలిలో చదివాడు, కానీ అతను XI తరగతికి వెళ్లినప్పుడు లేదా ఇంజనీరింగ్ లేదా మెడిసిన్ చదివేటప్పుడు ఏ భాషలో చదువుతాడు? అతను బి.ఎ., ఎం.ఎ మాత్రమే చదివినట్లయితే ఏ భాషలో చదువుతాడు? సంతాలి లాంటి గిరిజన భాషల్లో చదువుకుంటే మన యూనివర్సిటీలు ఈ భాషల్లో బోధించగలవా? సంతాలిలో చదివినా ఉద్యోగం వస్తుందా అనేది మూడో ప్రశ్న? ఉద్యోగాలు దొరకక పోతే, ఎందుకు దొరకవు? సొంత భాషలో చదివిన పౌరులకు ఉద్యోగాలు ఇవ్వ లేని ఈ వ్యవస్థ, ఎలాంటి వ్యవస్థ? ఇక్కడ ఉద్యోగం పొందాలంటే ఆంగ్ల పరిజ్ఞానం తప్పనిసరి అయింది. అయితే, ఇటీవలి కాలంలో మొత్తం ప్రపంచంలో వస్తున్న నిరంతర క్షీణత మరియు మాంద్యం దృష్ట్యా, ఆంగ్ల పరిజ్ఞానం మాత్రమే సరిపోదని ప్రపంచం మొత్తం భావిస్తుంది. అందుకే మనము కూడ మన పిల్లలకు, సమాజానికీ కూడా ఈ విషయల పైన నమ్మకం కలిగించాలి.

ఈ వ్యవస్థ ప్రాథమిక విద్య నుండి దేశ ఆర్థిక వ్యవస్థ వరకు విస్తరించింది. ఇది అర్థం చేసుకునే మాధ్యమం గురించి మాత్రమే కాదు, అవగాహన యొక్క మాధ్యమం పొందిన తర్వాత, మన మనుగడ యొక్క మాధ్యమం ఏమిటి అనే ప్రశ్న కూడా ఉండాలి; అంటె మనకు విషయాలైతే అర్థం అవుతున్నాయి, కానీ జీవించడం ఎలా?

అటువంటి ఆర్థిక వ్యవస్థ, సామాజిక వ్యవస్థ ఏర్పడకపోతే, మన మాతృభాషలకు, దేశంలోని వేలాది భాషలకు అవగాహన మాధ్యమంగా భవిష్యత్తు లేదు. అందుకే లక్షలాది గ్రామాల్లో హిందీని ఎగతాళి చేసినా, లేదా ఆంగ్లాన్ని ఎగతాళి చేసినా, ఆఖరికి ప్రతి తల్లితండ్రులు తమ పిల్లలకు హిందీ లేదా ఆంగ్లం తప్పనిసరిగా నేర్పించవలసి వస్తుంది. ఆంగ్లంలో బోధించడం ఉత్తమం. ఏది జరిగినా తమకు జీవనోపాధి లభిస్తుందనే నమ్మకం ఉంది. మనం ఏర్పరచుకున్న

> *ఉన్నత విద్యలోనూ ఈ అవగాహనతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే కొన్ని విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి. అన్ని భాషల్లో ఇంత పాఠ్య సామగ్రి అందుబాటులో ఉందా? ప్రపంచంలో విద్యపై ఉన్న ఆలోచన, అన్ని భాషలలో అందుబాటులో ఉందా?*
>
> *- ఒక ప్రతిభాగి*

సమాజాన్ని మనమే మార్చాలి , అప్పుడే మన భాషలను అవగాహనా మాధ్యమాలుగా మార్చుకోగలుగుతాం.

రష్యా మరియు ప్రపంచంలోని ఇతర దేశాలైన జపాన్, చైనా మొదలైన దేశాలలో మొదటి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు వారి స్వంత భాషలలోనే విద్యను అందిస్తున్నాయి. జర్మనీ కూడా అదే చేసింది. చైనా కూడా అదే చేస్తోంది. వారికి ఆంగ్ల మీద అత్యాశ ఉన్నప్పటికీ, చైనీభాష మాత్రమే ఉంది.

